# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
బుధవారం
08-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 280
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, బుధవారం, తిథి. దశమి ఉ.08.23 వరకు, నక్షత్రం: పుబ్బ, సా:07.19 వరకు, వర్జ్యం: ఉ.03.19-05.05 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.37-12.22 వరకు, రాహుకాలం: ఉ.11.59-01.24 వరకు

## 'ప్రళయ్' పరీక్ష సక్సెస్



బాలాసోర్ : ఉపరితలం నుండి ఉపరితలానికి దూసుకువెళ్లే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ మిసైల్ ప్రళయ్ ప్రయోగం విజయవంతమైంది. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలామ్ దీవి నుండి మంగళవారం ఉదయం 9.50 గంటలకు ఈ క్షిపణిని ప్రయోగించినట్లు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఈ క్షిపణిని డిఫెన్స్ రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డిఒ) అభివృద్ధి చేసింది. 350 నుండి 500 కిలోమీటర్ల వరకు ఉన్న లక్ష్యాలను ప్రళయ్ చేధించగలదని, దీని పేలోడ్ కెపాసిటీ 500 నుంచి 1000 కిలోలు ఉంటుందని ఓ అధికారి వెల్లడించారు. నియంత్రణ రేఖ(ఎల్ఓసి), వాస్తవాదీన రేఖ (ఎల్ఏసి) వద్ద ఈ క్షిపణిని మోహరించనున్నట్లు ఆయన తెలిపారు.



## బీజేపీ అధికారంలోకి వస్తే
# బీసీ వ్యక్తినే సీఎం

నీళ్లు,నియామకాలపై మోసం చేసిన బీఆర్ఎస్

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాణానికి బొమ్మబొరుసు

లిక్కర్ అవినీతిలో ఎవరినీ వదిలి పెట్టేది లేదు

పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం

ఒక తరం భవిష్యత్‌ను బీఆర్ఎస్ నాశనం చేసింది

హైదరాబాద్ బీసీ సభలో మోడీ పిలుపు



**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నీళ్ల, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నీళ్లు, నిధులు, నియామకాలపై బిఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరుల య్యారని ప్రధాని ..మిగతా 2లో



## రెండో విడత భారత్ జోడో యాత్రకు
## కాంగ్రెస్ సిద్ధం

భారత్ జోడో యాత్ర 2.0 పాదయాత్ర డిసెంబర్ 2023- ఫిబ్రవరి 2024 మధ్య ఉండే అవకాశం 2



## మాకు ఓపిక లేదు..

ఆ పొగను అరికట్టండి..

సుప్రీం సీరియస్ వార్నింగ్..

ఎంత మంది పిల్లలు నెబ్యులైజర్లపై ఉన్నారు.? 2

# ఆగం కాకండి.. ఆలోచించి ఓటేయండి



## అందరి బాగు కోరేది బీఆర్ఎస్ మాత్రమే

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కైలాసంలో పెద్ద పాము మింగినట్లే

ప్రైవేటీకరణ పార్టీ బీజేపీ

నా ఇంటి బిడ్డ బాల్క సుమన్ గెలిపిస్తే మరింత అభివృద్ధి

మందమర్రి సభలో సీఎం కేసీఆర్

**మందమర్రి, నవంబర్ 7 (మనం న్యూస్):** ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటును ఆలోచించి వినియోగించుకోవాలి.. ఆగం కాకండి.. ఈ ఒక్క ఓటే మీ తలరాతలను నిలబెడుతుందని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలంది బాగు కోరేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కైలాసంలో పాము మింగినట్లేనని, ఇక ప్రైవేటీకరణ పార్టీ బిజెపి సంగతి సరే సరని వ్యాఖ్యానించారు. మంగళవారం చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆగమాగం కావద్దని అభ్యర్థి చరిత్ర ఆలోచించి ఓటు వేయాలన్నారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణ నయ వంచనకు గురైందని, అప్పటి పాలకుల చేతుల్లో నలిగిపోయిన తెలంగాణను కొట్లాడి ..మిగతా 2లో



## ఆలోచించి ఓటు వేయాలి

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మీ ఆయుధం

ఆగమాగం కావద్దు... ప్రజలే గెలవాలే

కాంగ్రెస్ వస్తే దళారులదే రాజ్యం

సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో



## రండి చర్చకు సీట్లు సిద్ధం

అమిత్ సవాల్‌ను స్వీకరించిన సిఎం భూపేష్

**రాయ్‌పూర్, నవంబర్ 7 :** చతీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ కొనసాగుతుండగా ఆ రాష్ట్ర సిఎం భూపేష్ బఘేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిజెపి, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విసిరిన సవాల్‌కు భూపేష్ బఘేల్ అంగీకరించారు. గత ఐదేండ్లుగా తాను చేసిన అభివృద్ధి, 15 ఏండ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని ప్రకటించారు. 15 ఏండ్లుగా మీ హయాంలో వెలుగుచూసిన కుంభకోణాలు, ఐదేండ్లలో తాము చేసిన పనులపై చర్చ జరగాలని భూపేష్ బఘేల్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. నల్ల రంగు సోఫాపై ఇరువైపులా అమిత్ షా, భూపేష్ బఘేల్ పేర్లున్న ఫొటోను కూడా ఆయన ట్వీట్ చేశారు. చర్చా వేదిక, సమయం, ప్రదేశం గురించి మీరు ఇంకా వెల్లడించలేదని, అయితే ప్రజలు మాత్రం ఇప్పటికే వేదికను సిద్ధం చేశారని రాసుకొచ్చారు.

### మంచిమాట

కోపం హద్దులు దాటుతున్నప్పుడు మాటలతో సమాధానాన్ని ఎప్పుడూ చెప్పకండి. మీ మౌనానికి మించిన సమాధానం మరొకటి లేదు.

శుభోదయం

# నీకు ఓటు వేసినోడికే ఓటు ఉండాలా..



నీకు వేస్తే మంచి ఓటు.. లేదంటే దొంగ ఓటా...

మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల

ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..

**ఖమ్మం, నవంబర్ 7 (మనం న్యూస్):** నీకు ఓటు వేసినోడికే ఖమ్మంలో ఓటు ఉండాలా... వేరే వాడికి ఓటు ఉండొద్దా అని తుమ్మల నుద్దేశించి ఖమ్మం బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం 12, 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీ నందు రాయల శేషగిరిరావు, జక్కంపూడి వీరభద్రం, నలజాల రవి అధ్వర్యంలో ఏర్పాటు చసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. నీకు ..మిగతా 2లో

వివరాలు.. 2లో



# కేసీఆర్ పాలన అవినీతిమయం

కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే బాగుపడ్డది

ఈటల రాగానే కేసీఆర్ ఉరికిండు

రాములోరి పెళ్లికి ఎందుకురాలె? : కిషన్‌రెడ్డి

## ఏదో ఒక రోజు సీఎం అవుతా..

కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి పదవిపై కీలక వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఏదో ఒక రోజు సీఎం అవుతానని ఆయన అన్నారు. కానీ నాకు సీఎం కావాలని లేదని కోమటిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ..మిగతా 2లో

# ధరణి కంటే మెరుగైన వ్యవస్థను తీసుకొస్తాం..



కేసీఆర్ ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్

పాలమూరు జిల్లాను ఆదుకుంది కాంగ్రెస్సే

కేసీఆర్ చేసిందేమీ లేక అబద్దాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నారన్నారు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**పాలమూరు, నవంబర్ 7 (మనం న్యూస్):** పాలకుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. గద్వాలలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో రేవంత్ ప్రసంగించారు. ఈ ప్రాంతాన్ని కేసీఆర్ సంపూర్ణంగా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. మేము నిర్మించిన ప్రాజెక్టులతో ఈ ప్రాంతానికి కష్టాలు వచ్చాయా కేసీఆర్ అంటూ రేవంత్ ప్రశ్నించారు. పాలమూరు జిల్లాను ఆదుకుంది కాంగ్రెస్సేనని ఆయన అన్నారు. కేసీఆర్ చేసిందేమీ లేక అబద్దాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్‌కు ..మిగతా 2లో

## ఉరుములు మెరుపులతో వర్షాలు

తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.. ఐఎండి హెచ్చరిక 2



## జనసేన పార్టీ అభ్యర్థుల ఖరారు

ఎన్నికల్లో ఎనిమిది చోట్ల నుంచి పోటీ

**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం అభ్యర్థులను ఖరారు చేశారు. రాష్ట్రంలో మొత్తం ఎనిమిది నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. అందులో కూకట్‌పల్లి నుంచి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, తాండూరు ..మిగతా 2లో

## స్ట్రాంగ్ రూమ్‌లో ఓటింగ్ ఇవిఎంలే భద్రపర్చాలి !

2 20లోగా ఓటరు కార్డులను ముద్రించాలి

కేంద్ర ప్రత్యేక పరిశీలకుడు అజయ్ వి.నాయక్




## రెండో విడత భారత్ జోడో యాత్రకు కాంగ్రెస్ సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

నిస్తేజంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' ఊపు తీసుకువచ్చింది. మొదటిదశ సెప్టెంబర్ 7, 2022న తమిళనాడులోని కన్యాకుమారి నుండి ప్రారంభమైంది. దాదాపు 4,080 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ, యాత్ర జనవరి 2023లో జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్లో ముగిసింది. మొత్తం 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల గుండా 126 రోజుల పాటు సాగింది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చింది. రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా యువత, ఉద్యోగులు, రైతులతో మమేకమయ్యారు. పలు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఆయా రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నేతలు జోడో యాత్రలో రాహుల్ వెంట నడిచారు. ఇదిలా ఉంటే మొదటి విడత యాత్ర ద్వారా వచ్చిన ప్రజాస్పందనను మరోసార రిపీట్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో లోకసభ ఎన్నికల ముందు ఈ యాత్ర ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అంతకుముందు కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా రెండో విడత జోడో యాత్రకు ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. భారత్ జోడో యాత్ర 2.0 పాదయాత్ర డిసెంబర్ 2023- ఫిబ్రవరి 2024 మధ్య ఉండే అవకాశం ఉంది. పాదయాత్రతో పాటు వాహనాల ద్వారా యాత్రను నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. మొదటి యాత్ర దేశంలోని దక్షిణం నుంచి తూర్పు వైపు సాగితే, ఈసారి తూర్పు నుంచి పడమర వైపు భారత్ జోడో యాత్ర ఉండే అవకాశం ఉంది. గతేడాది యాత్రలో రాహుల్ గాంధీ దేశంలోని నిరుద్యోగం, ద్రవ్యోల్బణం మీద కేంద్రంలోని బీజేపీ పార్టీపై విరుచుకుపడ్డారు. ఈ యాత్ర తర్వాత జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల ముందు దేశంలో కాంగ్రెస్ వేవ్ ఏర్పడేలా యాత్రను ప్లాన్ చేస్తోంది గ్రాండ్ ఓల్ పార్టీ.

## మాకు ఓపిక లేదు..

న్యూఢిల్లీ, నవంబర్ 7 : ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై ఈరోజు సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఇది పూర్తిగా ప్రజల్ని చంపేస్తోందని, ఎంత మంది పిల్లలు నెబ్యులైజర్లపై ఉన్నారు.? అంటూ ప్రశ్నించింది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనాన్ని నిషేధించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. దీనిపై శుక్రవారం తదుపరి విచారణ జరగనుంది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, సుధాన్షు ధులియాలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు ప్రోత్సహాకాలు ఇచ్చినా, బలవంతపు చర్యలు తీసుకున్నా, ఎలాగైనా సరే పంట వ్యర్థాల దహనం ఆగాల్సిందే అని స్పష్టం చేసింది. నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఉద్దేశిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రతీసారి దీన్ని రాజకీయం చేయరాదని, ప్రతీ ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్య కోరల్లో నలిగిపోకూడదని తక్షణమే ప్రభుత్వాలు పని ప్రారంభించాలని సుప్రీం ఆదేశించింది. ఈ విషయంలో మాకు ఇంకా ఓపిక లేదని సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ దాఖలైన పిటిషనను విచారించిన కోర్టు, కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని పంజాబ్, హర్యానా, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాలను అక్టోబర్ 31న ఆదేశించింది. ఢిల్లీ, పొరుగు రాష్ట్రాల ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సీఏక్యూఎం) సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. అయితే వ్యవసాయ వ్యర్థాల దహనం 40 శాతం తగ్గాయని నివేదిక సూచించినప్పటికీ.. ఢిల్లీ కాలుష్యంలో మార్పు ఎందుకు కనిపించడం లేదని సుప్రీం ప్రశ్నించింది.

పంజాబ్, ఢిల్లీలలో ఆప్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. ఈ మంటలు ఎందుకు ఇంకా కొనసాగుతున్నాయని ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 'మీరు నిందల్ని మార్చలేదు.. ఇది పూర్తిగా ప్రాణాలను తీయడమే, ఢిల్లీలో పరిస్థితి చూడండి, ఎంత మంది పిల్లలు నెబ్యులైజర్లపై ఉన్నారో' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ప్రతీ ఏడాది నాలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రంలో 30లక్షల ఎకరాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల ఢిల్లీ వాయు కాలుష్యంలో చిక్కుకుంటోంది. ఇదిలా ఉంటే కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వా వాహనాల సరి-బేసి విధానాన్ని ప్రవేశపెట్టింది. అయితే బస్సులు కూడా కాలుష్యానికి కారణమువుతున్నాయి, వాటిన సగం సామర్థ్యంతో నడపండి, ఘన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశించింది.

## జనసేన పార్టీ అభ్యర్థుల ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి నేమూరి శంకర్గౌడ్, కోదాడ నుంచి మేకల సతీష్ రెడ్డి, నాగర్కర్నూల్ నుంచి వంగ లక్ష్మణ్‌గౌడ్, ఖమ్మం నుంచి మిర్యాల రామకృష్ణ, కొత్తగూడెం నుంచి లక్కినేని సురేందర్‌రావు, వైరా (ఎస్టీ) నుంచి డా.తేజావత్ సంపత్ నాయక్, అశ్వారావుపేట(ఎస్టీ) నుంచి ముయబోయిన ఉమాదేవిలను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎనిమిది నియోజకవర్గాల నుంచి పోటీ చేయబోతున్న జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్కళ్యాణ్ అభినందనలు తెలిపారు.

# ఆగం కాకండి.. ఆలోచించి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చుకున్నామన్నారు. సమైక్యాంధ్ర పాలనకు ప్రస్తుత బిఆర్ఎస్ పాలనకు ఎలా ఉందో ప్రజలు గ్రహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నల్ల బంగారం అయినా బొగ్గును వెలికితీయ చాతకాక 49 శాతాన్ని కేంద్రానికి కట్టబెట్టిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దేనని కెసిఆర్ తెలిపారు. సింగరేణి కార్మికులకు వెయ్యి కోట్ల లాభాలను పంచుతున్న ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సింగరేణి కార్మికులకు 39 శాతం లాభాల వాటాను పంచి ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందేనని ఆయన అన్నారు. ప్రైవేటీకరణకు పెట్టింది పేరు బిజెపి పార్టీ అని బిజెపి పార్టీకి ఓటేస్తే దేశాన్ని మోడీ అమ్ముకుంటాడని మత చిచ్చు లు పెట్టే బిజెపిని తెలంగాణలో అడుగుపెట్టనివ్వద్దని కెసిఆర్ పేర్కొన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వం తమదని రైతుబంధు పేరు పెట్టి రైతులను ఆదుకున్న ప్రభుత్వమన్నారు. రైతుబంధు పథకాన్ని బందు పెడదామన్న కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ధరణి పోర్టల్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ రాష్ట్రంలో దళారులు మొదలవుతారని దళారుల రాజ్యం రాకుండా ఉండాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని వివరించారు. ఈ ఎన్నికల్లో సూట్ కేసులు తెచ్చినోళ్ళు కావాలో లేక తెలంగాణ ఉద్యమకారుడు కావాలో చెన్నూరు ప్రజలు గ్రహించుకోవాలన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ గెలిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని బాల్క సుమన్ తన ఇంటి బిడ్డని బాల్క సుమన్‌కు కితాబిచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి చెన్నూరులో సుమన్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఆశీర్వాద సభలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నడిపెల్లి దివాకర్ రావు ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి తోపాటు ఫిలిం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పుష్కూరి రామ్మోహన్‌రావు మాజీ ఎమ్మెల్సీ వెంకట్‌రావు టీ బిజికేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీకు ఓటు వేసినోడికే ఓటు ఉండాలా..

(మొదటిపేజీ తరువాయి)

ఓటు వేస్తే అది మంచి ఓటు.. వెయ్యకుంటే అది దొంగ ఓటా అంటూ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపై పువ్వాడ ఫైర్ అయ్యారు. భారత రాజ్యాంగ ప్రకారం 18సంవత్సరాలు నిండిన ఎవరైనా ఓటు హక్కును తమకు అనుకూలమైన చోట వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉందన్నారు. మాకు మమత మెడికల్ కళాశాల ఉన్నందున కొత్తగా చేరిన విద్యార్థులు 18సంవత్సరాలు నిండిన వారు తొలి సారి ఓటు వచ్చిన వారు ఇక్కడ హాస్టల్‌లో ఐదేళ్లు ఉంటారు కాబట్టి వారి ఇష్ట ప్రకారం వారు ఇక్కడ ఓటును నమోదు చేసుకున్నారన్నారు. అది వారి వ్యక్తిగత ఇష్టం.. కావాలి అనుకుంటే ఇక్కడే నమోదు చేసుకుంటారు.. వొద్దు అనుకుంటే నమోదు చేసుకోరు అని స్పష్టం చేశారు. దీన్ని సాకుగా చూపి మమత ఆసుపత్రిలో 3వేల ఓట్లు ఉన్నాయని అవివేకం, సిగ్గులేకుండా మాట్లాడటం సరైంది కాదన్నారు. నీకు ఓటు వేస్తే మంచి ఓటు లేదంటే అది దొంగ ఓటు అవుతుందా అని ప్రశ్నించారు .కేవలం కక్ష పూరితంగానే మమతలో విద్యార్థులు నమోదు చేసుకున్న ఓట్లను కొందరు వ్యక్తులను పోగేసి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. ఖమ్మంలో గెలవడం కోసం వ్యక్తిగత దూషణలకు దిగి అదం పాతాళానికి దిగజారిపోతున్నావు.. నాలాంటి యువకుడు, ఉత్సాహ వంతుడు, పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు అజయ్‌ని ఓడించడానికి అబద్ధాలు ప్రచారం చేస్తున్నావని వ్యాఖ్యానించారు. ఓటమి నీ కళ్ళ ఎదుట కనిపించే సరికి ఫ్రస్టేషన్ ఫ్రస్టేషన్ ను తట్టుకోలేక నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు అని ధ్వజమెత్తారు. నీకు 40ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకుంటున్న నువ్వు దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. నీ అనుభవంతో ప్రజలను ఒప్పించుకో.. మెప్పించుకో ఓట్లు వేయించుకో.. గెలవలేము అని తెలిసి ఇలా వ్యక్తిగత ఆరోపణలు చేసి నీ స్థాయిని నువ్వే దిగజార్చుకుంటున్నావు.. బట్ట కాల్చి మొహం మీద వేస్తా.. బురద జల్లుత కడుక్కో అంటే సరిపోదు వీటన్నిటికీ నువ్వు సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.. నువ్వా చేసే పిచ్చి ప్రేలాపనలు, పిచ్చి పుస్తకాలపై న్యాయపోరాటం చేస్తా.. నువ్వు చేసిన అసత్య ఆరోపణలన్నీ జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నా మీద నిందలు, ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మి నీకు ఓట్లు వేస్తారని భ్రమ పడుతున్నావు... ఇవన్నీ ప్రజలు నమ్మరు.. ప్రజలకు అన్ని తెలుసు.. నేను ఇక్కడి బిడ్డను ఇక్కడే ఉన్న.. ప్రజలతో ఉన్న.. అజయ్ అంటే ఎంతో వాళ్లకు తెలుసు.. నన్ను కడుపులో పెట్టుకుని సాదుకుంటారు అని అన్నారు. నువ్వా చెప్పే మాటలు, ఆరోపణలు వారు నమ్మకపోగా నిన్ను చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్‌లు కొత్తపల్లి నీరజ, చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, మారగాని సుదర్శన్, రామారావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# కేసీఆర్ పాలన అవినీతిమయం

గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 7 (మనం న్యూస్): ఆత్మబలిదానాలు, అమరుల త్యాగం, సబ్బండ తెలంగాణ ప్రజల పోరాటంతో సాధించుకున్న తెలంగాణ నేడు ఒక్క కుటుంబం కోసమే అన్న చందంగా మారిందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారంనాడు గజ్వేల్ నియోజకవర్గ బీజేపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కోట మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుర వీధుల మీదుగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కమీషన్‌ల కోసం కట్టిన కాళేశ్వరం చివరకు సీఎం కేసీఆర్ ఫామ్‌హౌజ్ కోసమే అన్న చందంగా మారిందన్నారు. కాళేశ్వరంలోని నీళ్లు ఎర్రవల్లిలోని సీఎం ఫామ్‌హౌజ్‌కే వస్తున్నాయన్నారు. మోసం చేయడం కేసీఆర్ నైజమని, నాడు పార్టీని విలీనం చేస్తానని, మరోమారు రాజకీయాలు తనకొద్దని, ఇంకోమారు దళితున్ని సీఎం చేస్తానంటూ అందరినీ మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలను ఏనాడూ పట్టించుకోలే.. ఏనాడూ కలవలే.. ఎన్నికలు రాగానే మళ్లీ ముందుకు వస్తున్నాడని ప్రజలు జాగరూకతతో ఉండాలన్నారు. మజ్లిస్ దావత్‌లకు క్రిస్టియన్‌ల విందుకు వెళ్లేందుకు తీరిక ఉన్న సీఎంకు భద్రాద్రిలో రాములోరి కళ్యాణానికి వచ్చే తీరిక లేకుండాపోయిందన్నారు. గజ్వేల్‌కు ఈటల రాజేందర్ వస్తున్నాడని తెలియగానే ఓటమిని ముందే ఊహించి కేసీఆర్ కామారెడ్డికి పారిపోయాడన్నారు. కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా ఈమారు ఓటమి తప్పదన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్న కేసీఆర్ కుటుంబం భూములు, బంగ్లాలు కొంటుందని, అవినీతిమయమైన కల్వకుంట్ల కుటుంబాన్ని ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముమ్మాటికీ బీజేపిదే అధికారమని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకోము, భవిష్యత్తులో కూడా ఆ పరిస్థితి రాదన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందారని, బిఆర్ఎస్ పాలన చూసి అసహ్యించుకుంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు ఈ పాలనకు చర మగీతం పాడుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌ను బొందపెట్టే శక్తి కేవలం బీజేపికి మాత్రమే ఉందన్నారు. నాయ కుల్లో స్వార్థం ఉండొచ్చు కానీ, ప్రజలంతా ఏకపక్షంగా బీజేపివైపే ఉన్నారన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ అహంకారాన్ని అణచాల్సిన అవసరం ఉందని, రాక్షస పాలనను పారద్రోలేందుకే మీ అందరి కోరిక మేరకు ఇక్కడికి వచ్చానన్నారు. కేసీఆర్ కుటుంబానికి, తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నిక అని, కేసీఆర్ అహంకారానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ధర్మమే గెలుస్తుందన్నారు.




### భారీగా హాజరైన జనం

ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు రావడంతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది.

# బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తినే సీఎం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారని, అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తామని మోదీ హెచ్చరించారు. 'బీసీల ఆకాంక్షలను బిఆర్ఎస్ఎప్పుడూ పట్టించుకోలేదు. తెలంగాణలో వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్ వెళ్లిపోవాలా, వద్దా అని ప్రశ్నించారు. . మీ ఆశీర్వాదంతోనే నేను ప్రధాని అయ్యాను. నేను ప్రధాని అయ్యేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అయ్యింది. అదే సంకల్పంతో తెలంగాణకు బీసీ సీఎం అవుతారు. ఇక్కడి నుంచే తెలంగాణకు బీసీ సీఎం రాబోతున్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీపైనే విశ్వాసంతో ఉన్నారు. ఈ నెలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారు. 9 ఏళ్లుగా విరోధి అధికారంలో ఉన్నారుని మోదీ అన్నారు. తెలంగాణలో మార్పు తుఫాన్ కనిపిస్తోంది. తెలంగాణ సర్కార్ బీసీలను పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్‌కు తన కుటుంబమే ప్రాధాన్యత. కాంగ్రెస్ పార్టీకి సీ టీమ్ బీఆర్ఎస్. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల డిఎన్ఎ ఒక్కటే. అవినీతి, కుటుంబపాలన, బుజ్జగింపు రాజకీయాలు వారి లక్షణాలు. బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బీజేపీ మాత్రమే. బీసీలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది కూడా బీజేపీ నేత. ఇక్కడి నేతలు మోదీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో ఇక్కడి నేతలకు సంబంధం ఉంది. విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలను తిడుతున్నారు. జనాన్ని దోచుకున్న వారు.. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాల్సిందే. రాష్ట్రాన్ని దోచుకోవాలన్నదే బిఆర్ఎస్, కాంగ్రెస్ లక్ష్యం. వారి పిల్లలకు దోచి పెట్టడమే వాళ్ల పని. మీ పిల్లల భవిష్యత్ వారికి ఏ మాత్రం పట్టదు. ఒక తరం భవిష్యత్‌ను ప్రభుత్వం నాశనం చేసింది. అబ్దుల్ కలామ్‌ను వాజ్‌పేయీ రాష్ట్రపతిని చేశారు. పీఏ సంగ్మా, బాలయోగిని స్పీకర్ చేసింది బీజేపీనే. రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిని చేసింది బీజేపీనే. గిరిజన మహిళ ద్రౌపతి ముర్మును రాష్ట్రపతిని చేసింది బీజేపీనే. ఓబీసీని అయిన నన్ను ప్రధానిని చేసింది బీజేపీనే. మెడికల్, డెంటల్ కాలేజీల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్ కల్పించామని మోదీ తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామన్న మాట గాలిమూటగా మారిపోయింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారు. అవినీతి సొమ్ము తిన్న ఏ ఒక్కరినీ వదిలేది లేదు. అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తాం.' ప్రధాని మోదీ హెచ్చరించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఈ ప్రభుత్వం అతి పెద్ద మోసం బీసీలకు చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలను ఎప్పుడూ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వారు ఎప్పుడూ తమ కుటుంబం కోసమే పని చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేది బీఆర్ఎస్ పార్టీకి సీ టీమ్ అని అన్నారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ పైన, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. వీరు ఏనాడూ బీసీ వ్యక్తిని సీఎం చేయాలని ఆలోచించలేదని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలకు ఎప్పుడూ బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. 'అటల్ బిహారీ వాజ్ పేయీ ప్రభుత్వం సమయంలో మేమే ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేశాం. జీఎంసీ బాలయోగిని బీజేపీ తొలి దళిత లోక్ సభ స్పీకర్ ను చేసిందని గుర్తు చేశారు. అలాగే తొలి దళిత రాష్ట్రపతిగా కూడా రామ్ నాథ్ కోవింద్‌ను చేసిందని, అలాగే ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేసి తొలి ఆదివాసీ వ్యక్తిని దేశాధినేత చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో ఇప్పుడు బీసీ వ్యక్తి సీఎం కాబోతున్నారు. నా కుటుంబ సభ్యులారా.. అహంకారం ఉన్నవారికి ప్రజలు ఓట్లు వేయరు. బీఆర్ఎస్ నేతల్లోనూ అలాంటి అహంకారం కనిపిస్తుంది. అవినీతి ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి పంపడం ఖాయం. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అలాంటి అహంకార సీఎంకు మీ ఓటుతో జవాబు ఇచ్చారు. ఇక్కడి నేతలు మోదీని తిడుతూ ఉంటారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరు వేరు కాదు. ఒకే నాణెళానికి ఉన్న రెండు ముఖాలు. బీఆర్ఎస్ నేతలకు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో కూడా సంబంధాలు ఉన్నాయి. ఆ కేసును సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తుంటే ఆ సంస్థలను ఇక్కడి నేతలు తిడుతున్నారు. 'వేల సంఖ్యలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలం గాణ యువత జీవితాన్ని బీఆర్ఎస్ సర్కారు నాశనం చేస్తోంది. టీఎస్పీ ఎస్సీ పేపర్ల లీకేజీ యువకుల జీవితాలను నాశనం చేస్తోంది. అన్ని నియామక పరీక్షల్లో అవకతవకలు కామన్ అయిపోయాయన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. మరో ఐదేళ్ల పాటు ఫ్రీగా బియ్యం ఇవ్వడాన్ని పొడిగిస్తున్నాం. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ కావాల్సిందే. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్రంలో టెన్త్ పేపర్ లీకేజీ, టీఎస్ పీఎస్సీ నిర్వహించే పరీక్షల పేపర్లు సైతం లీకయ్యాయని, అందుకు బీఆర్ఎస్ చేతకానితనమే కారణమంటూ మండిపడ్డారు. వేల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి, నిరుద్యోగుల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం గాలి కొదిలేసిందన్నారు. అహంకారం ఉన్నవారికి ప్రజలు ఓట్లు వేయరని, కానీ బీఆర్ఎస్ నేతల్లోనూ అలాంటి అహంకారం కనిపిస్తుందన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి పంపడం ఖాయమని, బీఆర్ఎస్ ఓటమి తథ్యమన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అలాంటి అహంకార సీఎంకు మీ ఓటుతో జవాబు ఇచ్చారు. ఇక్కడి నేతలు మోదీని తిడుతూ ఉంటారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరు వేరు కాదు. ఒకే నాణెళానికి ఉన్న రెండు ముఖాలు అని ప్రజలు గుర్తించాలన్నారు.



## ఆలోచించి ఓటు వేయాలి

పెద్దపల్లి, నవంబర్ 7 (మనంప్రతినిధి): ఎన్నికలు వస్తే ఆగమాగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయాలని,ప్రజాస్వామ్య దేశంలో ఓటు మీ ఆయుధమని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజాఆశీర్వాద సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ 50ఏళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమిలేదని, మౌళిక వసతులపైన కాంగ్రెస్ ఎప్పుడు కూడా దృష్టి పెట్టలేదని కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ హాయంలో రైతులు ఆత్మహత్యలు, చేనేతల ఆత్మహత్యలు చవిచూడాల్సిన పరిస్థితి అప్పుడు ఉందని చెప్పుకొచ్చారు. 10ఏళ్ల తెలంగాణ ప్రభుత్వ హాయంలో రైతులు రాజుగా నిలబెట్టామని, వ్యవసాయం ఇప్పుడు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచామని, ఇప్పుడు మనరాష్ట్రంలో ఏడాదికి 3కోట్ల టన్నుల వరి సాగుచేస్తున్నామన్నారు. వ్యవసాయం తెలియని రాహుల్‌గాంధీ సాగుకు ఇచ్చే రైతుబంధు, కరెంట్ సరఫరాపై మాట్లాడడంపై కేసీఆర్ వ్యంగంగా మాట్లాడారు. ధరణి తీసేస్తే భవిష్యత్తులో రాష్ట్రంలో దళారుల రాజ్యాం వస్తుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కట్టుబడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు బంధు, దళిత బంధు, 24గంటల కరెంట్, అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేసి, దేశానికి ఆదర్శంగా నలిచామని ఈసందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. ఎలాంటి మతఘర్షనలు, కర్ఫ్యూలు లేకుండా తెలంగాణ రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు.

## ఏదో ఒక రోజు సీఎం అవుతా..

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన అభివృద్ధి అంతా తన హయాంలోనే జరిగిందన్నారు. మీ ఆదరణ చూస్తుంటే చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని ఆయన అన్నారు. మాయమాటలు చెప్పి 2018లో బీఆర్ఎస్ గెలిచి.. మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోలింగ్‌కు ముందు రైతుబంధు డబ్బులు అకౌంట్‌లో వేస్తారు.. మోసపోవద్దన్నారు. ఏపీలో కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుంది అని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఉద్యోగ ఖాళీల భర్తీలో ప్రభుత్వం విఫలమైందన్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆత్మహత్యల కోసం తెలంగాణ తెచ్చుకోలేదన్నారు. ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో అందించడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఉపాధి అవకాశాలు కల్పన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్నారు.

## ఉరుములు మెరుపులతో వర్షాలు

హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాగల 24గంటల్లో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కిందిస్థాయిలో గాలులు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రంవైపునకు వీస్తున్నాయని తెలిపింది. వీటి ప్రభావంతో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం కూడా రాష్ట్రంలో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడిచిన 24గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మద్దుకూరులో 84మి.మీ వర్షం కురిసింది. నాగులవంచలో 49.5, అలుబాకలో 42, కొత్తగూడలో 39, మాడుగుల పల్లిలో 33, సిరిపురంలో 28, రెడ్లవాడలో 28, నందనంలో 25, తిమ్మాపూర్లో 23, దొండపాడులో 23, పెద్దగొప్పిలో 22, రాజోలిలో 21, జూలూరుపాడులో20, సంగెంలో 19, నేలకొండపల్లిలో 19, రఘునాథపాలెంలో 18, మండ్లపల్లిలో 16, తూగ్రిలో 16, బురాన్పల్లిలో 15 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలోని మిగిలిన మరికొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి జల్లులు పడ్డాయి.

## ధరణి కంటే మెరుగైన వ్యవస్థను తీసుకొస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మీరు 24 గంటలు కరెంటు ఇచ్చినట్టు నిరూపిస్తే మేం నామినేషన్లు వేయమని.. లేకపోతే మీరు గద్వాల చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తారా అంటూ ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి, బకాయిలు తొలగించి, కేసులు ఎత్తివేశామన్నారు. 18లక్షల పంపుసెట్లకు ఉచిత కరెంటు అందించామన్నారు. నిజంగా కేసీఆర్ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఉంటే.. తెలంగాణలో పంపుసెట్లు 18 లక్షల నుంచి 25 లక్షలకు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. రేవంత్ మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే సరిత తిరుపతయ్యకు టికెట్ ఇచ్చాం. కాంగ్రెస్ గెలిస్తేనే బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ వస్తుంది.. ఆరు గ్యారంటీలను ఆమలు చేసి తీరుతుంది.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ మహిళకు చేయూతను అందిస్తాం. కేసీఆర్ ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్ అని ప్రజలు అంటున్నారు. అందుకే ధరణి, 24గంటల కరెంటు విషయంలో కాంగ్రెస్‌పై అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ధరణి కంటే మెరుగైన సాంకేతికత తీసుకొచ్చి రైతుల భూములను కాపాడుతాం. రైతులకు, కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12వేలు అందిస్తా. 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు ప్రతీ ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం. ఎవరూ బిల్లులు కట్టకండి.. వచ్చే నెల కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తుంది. అని రేవంత్ పేర్కొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లో ఓటింగ్ ఇవిఎంలే భద్రపర్చాలి !

హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్): పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల వివరాలున్న ఇవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములలో మరే ఇతర ఇవిఎంలను భద్రపరచడానికి వినియోగించకూడదని కేంద్ర ప్రత్యేక పరిశీలకుడు అజయ్ వి.నాయక్ రాష్ట్ర పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి పలు విలువైన సూచనలిచ్చారు. ఓటరు కార్డుల ముద్రణ నవంబరు 20వ తేదీకల్లా పూర్తయిపోవాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నియమ, నిబంధనలు అమలయ్యేది అట్టడుగుస్థాయిలోనే అయినందు వల్ల పోలింగ్ విధులు నిర్వహిస్తున్న వారిలోక్షేత్రస్థాయి సిబ్బందికి చివరి నిమిషం వరకు శిక్షణ ఇస్తూనే ఉండాలని మరో కేంద్ర ప్రత్యేక పరిశీలకుడు (పోలీస్) దీపక్ మిశ్రా సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల విధులతో సంబంధంలేని వ్యక్తులు వృథా కాలక్షేపం చేస్తూ తచ్చాడడాన్ని అనుమమతించకూడదని ఆయన స్పష్టం చేశారు.

# వేములవాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేద్దాం

• ఇంటింట ప్రచారం నిర్వహించిన చల్మెడ సతీమణి సునీల



వేములవాడ, నవంబర్ 07, (మనం న్యూస్): వేములవాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సతీమణి చల్మెడ సునీల ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం రోజున గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజులతో కలిసి వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాకుండా ప్రజలకు అవసరమైన ప్రజలను ఆర్థికంగా ఎదిగే అటువంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఇంటింటా వివరిస్తూ, మహిళ సోదరీమణులకు బొట్టు పెట్టి, కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారి వెంట కౌన్సిలర్లు జడల లక్ష్మీ-శ్రీనివాస్, కందుల శ్రీలత-క్రాంతి, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, నాయకులు గూడూరి మధు, అక్రమ్, బాబా, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిక



సిర్పూర్, నవంబర్ 07, (మనం న్యూస్): మండలంలోని హడ్కులీ గ్రామానికి చెందిన బిజేపి మండల నాయకులు కిర్మరే రావుజీ, చందన్ఖడే ప్రవీణ్‌లతో పాటు పలువురు గ్రామస్తులు కోనేరు కోనప్ప సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు అవుతున్నాయన్నారు. మనందరం కలసికట్టుగా పోరాడితే మరోసారి గెలుపు మనదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఖిజార్ హుస్సేన్, ఇఫ్ఫాత్, ఈర్త సత్యనారయణ, తోట మహేశ్, తరుణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మొహమ్మద్



వేములవాడ, నవంబర్ 07, (మనం న్యూస్) : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వేములవాడ కాంగ్రెస్‌లో చేరికల జోరు మొదలైంది. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ప్రధాన అనుచరుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బిజెపికి చెందిన మాజీ కౌన్సిలర్ కూరగాయల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కోయినేని శ్రీనివాస్, రాజరాజేశ్వర స్వామి దేవస్థాన మాజీ ధర్మకర్త తాటికొండ వాణి పవన్, మైనారిటీ సంఘ రాష్ట్ర సభ్యులు షాదుల్లా, చందుర్తి అరే సంఘం మాజీ మండల అధ్యక్షుడు అమరబండ ప్రసాద్‌లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన తోగారి రాజు, అరికేల సతీష్, నక్క రాజు, ఎండి రజాక్, కుసం మధు ఆర్యవైశ్య నాయకులు నూకల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, బిక్కుమల్ల రాజు, కోటగిరి రాజేందర్, గంప గోపాల్ లను ఆది శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వివిధ పార్టీలలో పని చేసి,ప్రస్తుత వివిధ హోదాల్లో ఉన్న మేము నేడు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో బీసీ బిడ్డ పేదల నాయకుడు అది శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

# ఐదో రోజు మూడు నామినేషన్ల స్వీకరణ

జ్యోతి నగర్, నవంబర్ 07, (మనం న్యూస్) : రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం 3 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె. అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థి పరువెల్లి జీవన్ రావు, న్యూ ఇండియా పార్టీ తరుపున వేముల అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున అంబటి నరేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చే సినట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ కౌన్సిలర్ ముప్పిడి సునంద దంపతులు

• కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ



వేములవాడ, నవంబర్ 07, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. పట్టణంలోని 26వ వార్డ్ బిజెపి కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్ దంపతులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు పార్టీలో చేరిన యువజన విభాగం నాయకుడు పడిగేల మహేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు రాంపల్లి రాంబాబులకు పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు వేములవాడ పట్టణాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలను విశ్వసించి పార్టీలో చేరామని తెలిపారు. రాబోయే రోజుల్లో చల్మెడ గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పార్టీలో చేరడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని,పార్టీ అభ్యున్నతి కొరకు కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం లభిస్తుందని హామీ ఇచ్చారు. తదనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ యువ నాయకుడు కేటీఆర్ పై నమ్మకంతో పార్టీలో చేరడం శుభ సూచకమన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి భవిష్యత్ తప్పనిసరిగా ప్రాధాన్యత ఉంటుందని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ-లక్ష్మీ రాజాం, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాదాడి గజానంద రావు, తీగల రవీందర్ గౌడ్, నరాల దేవేందర్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, గోలి మహేశ్, యాచమనేని శ్రీనివాసరావు, జడల లక్ష్మీ-శ్రీనివాస్, నాయకులు గూడూరి మధు, గోపు బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు

• ఎమ్మెల్యేకు ఓటుతో బుద్ది చెప్పే సమయం ఆసన్నమైంది

• రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 07, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు ఎవరు మోసపోవద్దని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.మంగళవారం గోదావరిఖని 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్,రామదేవి తమ అనుచరులతో మక్కాన్ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతన్ని అభివృద్ధి చేయాల్సిన శాసన సభ్యుడు ఇసుక దోపిడి, బూడిద దోపిడి చేస్తూ, ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫిజ్ రియంబర్స్ మెంట్‌తో ఉచిత విద్యను,ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదలను ఆదుకున్నామని తెలిపారు. 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు చేతి గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, పేద ప్రజలకు న్యాయం చేస్తామని, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, చుక్కల శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, రవి యాదవ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నాయకుని పాలన కావాలా... అవినీతి,గుండాల రాజ్యం కావాలా


• రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని, నవంబర్ 07 (మనం న్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్వచ్ఛమైన నాయకుని పాలన కావాలా. అవినీతి గుండెల రాజ్యం కావాలా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు.మంగళవారం 35,36 వ డివిజన్ విఠల్ నగర్, సిక్ హాస్పిటల్, తిలక్ నగర్ లో సోమారపు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయని అందరూ మీ దగ్గరికి ఓట్లు అడగటానికి వస్తున్నారని, ఓటు వేసేముందు అభ్యర్థుల యొక్క విద్య అర్హత ఏంటి, పని చేయగలడ, నిధులు సమకుర్చ గలడా, అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉందా చూడాలని అన్నారు. తాను అధికారంలో ఉన్నపుడు ఎక్కడ అవినీతి లేకుండా పాలన కొనసాగించానని, ఎక్కడ లేని విధంగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీది దీపలు, 24 గంటలు మంచి నీటి సౌకర్యం కల్పించానని, మహిళల ఉపాధి కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు సమకూర్చానని తెలిపారు. గతంలో తాను 450 కోట్ల నిధులు తీసుకువచ్చానని, ఇప్పటివరకు ఆ నిధులు ఖర్చు చేయలేక పోయారని విమర్శించారు. ఈ ఐదు సంవత్సరాలలో రామగుండం అభివృద్ధి కుంటు పడిపోయిందని, తను ఎమ్మెల్యేగా గెలుపొందాక రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ కుమార్, లావణ్య, మాజీ మేయర్ రాజమణి,కుసుమ,పంచ షీలా,రజిని, ఖాన్, మరిశెట్టి సాగర్, పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్,వద్లూరి రవి,వీరన్న, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్, రాయలింగు,పాశం రాజు, వీరేశం, సునీల్, సురెందరు, అరవిందు, కిషోర్, సురేష్, రాకేష్ వాసు, కృప, శ్యామ్ రాజ్ పాల్గొన్నారు

# ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

• జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



కొమురంభీంఆసిఫాబాద్, నవంబర్ 07, (మనం న్యూస్) : జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని, ఎన్నికలు సజావుగా సాగేందుకు 2 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ.లు కదం సురేష్, కాసబోయిన సురేష్ తో కలిసి శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు 2 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని తిర్యాణి మండలంలోని బుగ్గగూడ, భీంజిగూడ, తాటిమాదర హాబిడేషన్లను కలిపి బుగ్గగూడ పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సిర్పూర్ నియోజకవర్గంలో సిర్పూర్ (టి) మండలంలోని ఇటిక్యాలపహాడ్ గ్రామంలో ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు భారత ఎన్నికల సంఘం అనుమతి కొరకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాలు, ప్రకటనల కొరకు సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని, నామినేషన్ దాఖలు చేసే సమయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100 మీటర్ల రేడియస్ లోపు నామినేషన్ దాఖలు చేయు అభ్య ర్థితో కలిపి 5 మందికి అనుమతి ఉంటుందని, మొత్తం 3 వాహనాలు అ నుమతిస్తామని తెలిపారు. ఒక్క అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అత్యధికంగా 2 ప్రాంతాలలో పోటీ చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# పంతం నెగ్గించుకున్న ఈటెల రాజేందర్

• వేములవాడ బిజెపి అభ్యర్థిగా తుల ఉమా

• వారసత్వ రాజకీయాలకు నో ఛాన్స్

• ముందే చెప్పిన 'మనం'



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 07, (మనం న్యూస్): అనూహ్య రాజకీయ పరిణామాల మధ్య ఎట్టకేలకు వేములవాడ బిజెపి అభ్యర్థిగా తుల ఉమాను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. గతంలో మనం దినపత్రికలో ప్రచురించిన కథనం మేరకు బిజెపి అధిష్టానం వారసత్వ రాజకీయాలకు ఎలాంటి అవకాశమివ్వకుండా ఉమను అభ్యర్థిగా రంగంలోకి దించింది. పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు ప్రధాన అనుచరులు తుల ఉమాకు టికెట్ రావడంతో నియోజకవర్గంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆమె టికెట్ విషయంలో ఈటెల రాజేందర్ ఢిల్లీ వేదికగా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పార్టీ అధిష్టానం పెద్దల వద్ద పట్టుపట్టి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. ముందు నుండి వేములవాడ బిజెపి టికెట్ కోసం మాజీ గవర్నర్, పార్టీ జాతీయ నేత చెన్నమనేని విద్యాసాగర్ రావు తన తనయుడు వికాస్ రావు కోసం చివరి వరకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కొన్ని సందర్భాల్లో వికాస్ రావుకే పార్టీ టికెట్ కేటాయిస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. కానీ, కేసిఆర్ కుటుంబ పాలన పై అసహనంగా వున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ వారసత్వ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ప్రకటించడంతో వేములవాడ టికెట్ విషయంలో సంసిద్ధత నెలకొంది. బిజెపి అధిష్టానం వేములవాడ టికెట్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని తెలంగాణ వ్యాప్తంగా చర్చ జరిగింది.ఈ తరుణంలో వారసత్వ రాజకీయాలను తిరస్కరిస్తూ బిసి బిడ్డ,మహిళ నేత తుల ఉమాకు పార్టీ టికెట్ కేటాయించి బిజెపి తమ పార్టీ సిద్ధాంతాలకు ప్రాధాన్యం కల్పించింది. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకే అధిష్టానం ఆశీ ర్వాదాలు పుష్కలంగా ఉంటా యనితేల్చి చెప్పింది. దీంతో వేములవాడ టికెట్ విషయంలో చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుటుంబం పెట్టుకున్న ఆశలన్నీ అడి ఆశలయ్యాయి. వారసత్వ రాజకీయాలను బిజెపి సహించదన్న విషయాన్ని 'మనం తెలుగు దినపత్రిక' ముందే చెప్పింది..'నువ్వా...నేనా..సై' అంటూ ఓ వార్తా కథనాన్ని ప్రచురితం చేసి వేములవాడ టికెట్ వికాస్ రావు రాదన్న విషయాన్ని నిక్కసిగా రాసింది. ఎది ఏమైనా ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని రాజ్యం ఏలాలనే నియంత పాలకులకు బిజెపి అధిష్టానం చెప్పపెట్టులా సమాధానం చెప్పింది. ఇదిలా ఉంటే వికాస్ రా వుకు పార్టీ అధిష్టానం టికెట్ నిరాకరించడాన్ని నిరసిస్తూ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ దర్శకత్వంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ పునరాలోచించి వేములవాడ టికెట్ చెన్నమనేని వికాస్ రావు కు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ ఎవరికి టికెట్ కేటాయించిన కలిసి కట్టుగా పని చేస్తామని ప్రగల్భాలు పలికే నాయకులు ఒక బీసీ మహిళ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కే టాయించడాన్ని నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడాన్ని వేములవాడ ప్రజలు సహించలేకపోతున్నారు.

# ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన లింగంపల్లి కిషన్ రావు



కుమ్రంభీం ఆసిఫాబాద్, నవంబర్ 07, (మనం న్యూస్): ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరగబోయే కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిశీలకులు ఇంచార్జ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి కిషన్ రావు పరిశీలించారు. పట్టణంలోని ప్రేమల గార్డెన్స్ పక్కన ఎన్నికల ప్రచార సభ నిర్వహించే గ్రౌండ్ తో పాటు, హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మార్కెటింగ్ చైర్మన్ చిలువేరు వెంకన్న, బిఆర్ఎస్ ఉద్యమ గాయకులు ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ మాదాపూర్ గ్రామ సర్పంచ్



ఆర్మూర్, నవంబర్ 07, (మనం న్యూస్): మాదాపూర్ గ్రామ సర్పంచ్ కొట్టాల లింగారావు బి.ఆర్.ఎస్. పార్టీ నుండి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు పలువురు బి.ఆర్.ఎస్. నాయకులు కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో నాయకులు స్వచ్ఛందంగా నా ఆధ్వర్యంలో చేరుతున్నారని ఈ సారి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు.

# ఎన్‌టిపిసిలో ఆవిర్భావ వేడుకలు




జ్యోతి నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): ఎన్టీపీసీ సంస్థ 49వ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ప్రాజెక్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు కలిసి ప్రబాత నడక నిర్వహించారు. అనంతరం ఎన్టిపిసి గీతాన్ని ఆలపించి, కేక్ కోశారు. ఎన్‌టిపిసిజిఎం కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారుల కృషితో 73వేల మెగావాట్ల సామర్థ్యానికి సంస్థ చేరుకొని విద్యుత్ ఉత్పత్తి రంగంలో ముందంజలో నిలిచిందని తెలిపారు. ఉద్యోగులు, అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు మిఠాయిలు పంచారు.

# ఆగం కాకండి ఆలోచించి ఓటు వేయండి


• బిఆర్ఎస్ అభ్యర్థి దివాకర్ రావు



లక్షెట్టిపేట్, నవంబర్ 07, (మనం న్యూస్): ప్రజలారా ఆగం కాకండి ఆలోచించి ఓటు వేయండి అంటూ మంచిర్యాల బిఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని గాంధీ చౌక్ ఏరియాతో పాటు వ్యాపార దుకాణాల్లో కలుస్తూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ గత డెబ్బై ఏళ్లలో కాంగ్రెస్, టిడిపిలు చేయని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వంచేసిందని వివరించారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ, ఆసరా ఇతర అనేక సంక్షేమ పథకాలు ప్రజల్లో గుండెల్లో నిలిపోయయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని వ్యాపారస్తులను, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. ప్రతి ఇంటింటికి, ప్రతి దుకాణంలో తిరుగుతూ కారు గుర్తుకే వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు షేక్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# డెబ్బై ఏళ్లుగా చేయని అభివృద్ధి.. కెసిఆర్ తొమ్మిదేళ్లలో చేసి చూపారు

- బిఆర్ఎస్ తోనే తెలంగాణాలో సంక్షేమం
- మీ బిడ్డగా అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి
- హుజురాబాద్‌ను సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేస్తా
- మెజారిటీ ఇస్తే రాంపూర్, రంగాపూర్ దత్తత తీసుకుంటా
- హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి





హుజురాబాద్ టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్): స్వాతంత్రం వచ్చిన అనంతరం 70 ఏళ్లుగా కాంగ్రెస్, టిడిపిలు చేయలేని అభివృద్ధిని సిఎం కెసిఆర్ తొమ్మిదేళ్లలో చేసి చూపించారని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హుజురాబాద్ మండలంలోని బొత్తలపల్లి, జూపాక, రాంపూర్, రంగపూర్ లతో పాటు హుజురాబాద్ మున్సిపాలిటీలోని 22,23,25,29,30 వార్డుల్లో ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ 50 ఏళ్లకుపైగా అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణకు చేసిందేమీ లేదని, కనీసం 70 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలు తాగునీరు, సాగునీరు కూడా సరిగా అందించలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో జనాలు తాగునీరు లేకుండా హరిగోసపడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు, చెరువులు, చెక్ డ్యాములు నిర్మించుకొని తెలంగాణ ప్రజల నీటిసమస్య తీర్చింది అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా 24 గంటల ఉచిత కరెంటు రైతుకు అందించడంతో పాటు 19 వేల కోట్ల రుణమాఫీ కూడా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ ప్రజల బాగోగుల కోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, వాటి వల్ల తెలంగాణ ప్రజల మోహాల్లో ఆనందం చిగురించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణకు సంక్షేమమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఆలోచించి కొత్త మేనిఫెస్టో తయారు చేశారని దీనిలో ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు అని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పేరిట అర్హులైన ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయలు అందిస్తామని, దీంతోపాటు గ్యాస్ సిలిండర్ను కూడా కేవలం 400 కే ఇవ్వనున్న మన్నారు. ఆరోగ్యశ్రీని కూడా ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచుతామని, కెసిఆర్ ధీమా ఇంటింటికి బీమా అని రేషన్ కార్డు ఉన్న కుటుంబంలో పోషకులు మరణిస్తే వారికి ఐదు లక్షలు అందిస్తామన్నారు. అన్నపూర్ణ పథకంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి సన్నబియ్యం అందిస్తామన్నారు. రైతు బంధును కూడా 16 వేలకు పెంచుతామన్నారు. గత 15 ఏళ్లుగా హుజురాబాద్ నియోజకవర్గంలో మీ మధ్యలోనే తిరుగుతూ మీకోసమే కష్టపడుతున్నానని అన్నారు. నా కష్టాన్ని గుర్తించి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో మీకు సేవ చేసుకుంటానని అన్నారు. రంగపూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి కట్టిస్తానని హామీ ఇచ్చారు. తనకు రాంపూర్ రంగాపూర్ ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు పలికి మెజారిటీ తీసుకువస్తే తాను గెలిచిన తర్వాత రెండు గ్రామాలను దత్తత తీసుకుంటారని వారికి హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం సిద్దిపేట తరహాలో వేయికోట్లతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్‌లో మినీ కలెక్టరేట్ ఏర్పాటు చేస్తానని, మాట ఇచ్చిన ప్రకారమే స్పోర్ట్స్ గ్రౌండ్ కూడా 10 కోట్లతో నిర్మించబోతున్నానన్నారు. అలాగే విశాలమైన గెస్ట్ హౌస్‌తో పాటు అన్ని వసతులతో పోలీస్ స్టేషన్ కూడా కొత్తగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు గృహలక్ష్మి, బీసీ బందు పెట్టుకున్న వారందరికీ ఎన్నికల అనంతరం చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, జూపాక ఎంపీటీసీ వేణు, ముఖ్యకార్యకర్తలునాయకులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన సంద్రంగా మారిన వేములవాడ

- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్
- 3 కిలో మీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్
- స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు



రాజన్న సిరిసిల్ల, వేములవాడ, నవంబర్ 07, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం చందుర్తి మండలంలోని సనుగుల రామారావు పల్లెలోని శ్రీ గోవింద రాజుల స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించి స్వామివారికి ఇష్టమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. వేములవాడ నియోజకవర్గం ప్రజలకు మంచి జరగాలని స్వామి వార్లను మనస్ఫూర్తిగా వేడుకున్నారు. తదనంతరం పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి భారీ ర్యాలీనీ నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిమానుల కేరింతలతో పట్టణంలోని పురవీధులన్ని కిక్కిరిసి పోయాయి.దాదాపు 3 కిలో మీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆది శ్రీనివాస్ ను ఆశీర్వదించడానికి నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చారు. జై కాంగ్రెస్ జై ఆది శ్రీనివాస్ అంటూ యువకులు కాంగ్రెస్ జెండాలతో నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయంలో ఆది శ్రీనివాస్ తన నామినేషన్ దాఖలు చేసి ప్రజలకు అభివాదం చేశారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గం ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తుందని పేర్కొన్నారు. తుది శ్వాస వరకు వేములవాడ ప్రజలకు సేవ చేయడమే తన జీవిత ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబంధిత మిల్లర్లకు పంపాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్
- నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చర్యలు





సుల్తానాబాద్, నవంబర్ 07, (మనం న్యూస్): కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లర్లకు పంపాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించిన మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ సుల్తానాబాద్ మండలంలో పర్యటించి చిన్న కల్వల, కొదురుపాక గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే ఆన్‌లైన్లో నమోదు చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని,రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద,రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుంఆ జాగ్రత్త వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా వహించాలని అన్నారు. కొనుగోలు కే ంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూసుకోవాలని, గన్ని బ్యాగులను, అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా టార్పాలిన్లు అవసరం మేర అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలి



కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 07, (మనం న్యూస్): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం నవంబర్ 11న ఛలో హైదరాబాద్ మాదిగ మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నందున, అన్ని గ్రామాల్లోని మాదిగ ఉపకులాలు హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిస్తున్నాం. మంగళవారం పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉపకులాల మాస్టిన్ కాలనీలో, మిర్జంపేట గ్రామంలో విశ్వరూప మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఉపకులాల అధ్యక్షులు దంతెనపెల్లి ధర్మయ్య, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ పుల్లూరి సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీ జిల్లా కన్వీనర్ అంబాల రాజేందర్, సిరుకొండ శ్రీనివాస్, రవీందర్, రమేష్, సృజందర్, పుల్లూరి రమేష్, సురేందర్, లక్ష్మీ, ప్రవళి, రమ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్‌రెడ్డి గెలుపు తథ్యం

- అన్నీ వర్గాల ప్రజలను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం
- జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి



వీణవంక, నవంబర్ 07, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి గెలుపు తథ్యం అని కరీంనగర్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అభివృద్ధిపథంలో ముందున్నారంటే 9 సంవత్సరాల సీఎం కెసీఆర్ పరిపాలనతోనేనని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరెంట్ కోతలు, నీళ్లు, నిధులు, నియామకాలు లేక తెలంగాణ ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ప్రాణాలను ఫణ్ణంగా పెట్టి ఉద్యమం చేపట్టారని, రోడ్లపై వంటావార్పు, రైలు రొకోలు చేసి చివరకు తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ సాధించుకున్నాక రాష్ట్రాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేయాలని, ప్రజలు ఆర్థికంగా బలపడాలనే దృఢసంకల్పంతో ముఖ్యమంత్రిగా కెసీఆర్ పాలన చేపట్టినప్పటినుండి అన్నీ వర్గాల ప్రజలకు, ఆయా కులవృత్తుల వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. గత ప్రభుత్వాల్లో ఎప్పుడు కరెంట్ వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి. రైతులు రాత్రి అనక పగలు అనక బావుల వద్ద ఉండి కరెంట్ ఎప్పుడు వస్తుందోనని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసేవాళ్ళని ఒకవేళ కరెంట్ వచ్చిందంటే ఏదో సాధించినట్లు సంబురపడి మోటార్లు వేసుకుందామని పోతే అది ఫుల్, ఆఫ్ కరెంట్ నని మళ్లీ గుండెల్లో గుబులు పుట్టేదని అన్నారు. మహిళలు కిలో మీటర్ల కొద్ది త్రాగునీరు కోసం బిందెలు పట్టుకొని వెళ్లి ఎంత సమయమైనా వరుసలో నిలబడి ఒకరితరువాత ఒకరు నీళ్లు తెచ్చుకునేవారని ఈ ప్రజల కష్టాలు కన్నీళ్లు చూసిన ముఖ్యమంత్రి కెసీఆర్ రాష్ట్ర ప్రజలకు అండగా నిలువాలని ఒక్కో సంక్షేమపథకాన్ని, ఒక్కో అభివృద్ధి పనిని మొదలు పెడుతూ తెలంగాణ రాష్ట్రంలో నగరాల్లో, పట్టణాల్లో, మండలాల్లో, గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల్లో ఉద్యోగుల జీతభత్యాలు అంతంతమాత్రమే నని, సీఎం కెసీఆర్ రెండింతలు, మూడింతలు పెంచారని, రైతుల శ్రేయస్సు కోసం ఒక్క రూపాయి లేకుండా ధరణి పోర్టల్ ద్వారా పట్టా పాసుపుస్తకాలు, రైతు బంధు, రైతుభీమా, 24గంటల ఉచిత కరెంట్, రైతువేదిక భవనాలు, రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలు అమలుచేశారని, మన ఊరు- మన చెరువు పేరుతో మిషన్‌కాకతీయ, ఇంటింటికి త్రాగునీరు అని మిషన్‌భగీరథ, జంగల్ బచావో జంగల్ బడావో పేరుతో హరితహారం, కళ్యాణలక్ష్మి, షాధీముభారక్, కెసీఆర్ కిట్, గొల్లకురుమలకు సబ్సిడీపై గొర్రెలు పంపిణీ, దోబిలకు చెరువుల వద్ద దోబి ఘాట్‌లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. విద్య, వైద్యానికి మరింత పెద్ద పీట వేసారని అన్నారు. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా హుజురాబాద్ నియోజకవర్గంలో రెండు సంవత్సరాలు నుండిప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తూ కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందాడు అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కౌశిక్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోని బిఆర్ఎస్ జెండా ఈ గడ్డపై ఎగురవేయాలని, నియోజకవర్గాన్ని కౌశిక్‌రెడ్డి సహాయసహకారాలతో మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

# ప్రజామద్దతు కాంగ్రెస్‌కు ఉంది

- ప్రజల ఆకాంక్షలను బిఆర్ఎస్,బిజెపి నెరవేర్చలేదు
- కాంగ్రెస్ గెలుపుతో నిరుద్యోగులకు పెద్దపీట
- కర్ణాటకలో ఇచ్చిన ఆరు హామీలు అమలవుతున్నాయి
- కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్




వీణవంక, నవంబర్ 07, (మనం న్యూస్): తెలంగాణ ప్రజల ఆకాంక్షలను బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు నెరవేర్చలేదని, కాంగ్రెస్ గెలుపుతో నిరుద్యోగులకు పెద్దపీటవేస్తామని, ప్రజలు మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఉందని, కర్ణాటక రాష్ట్రంలో అమలు అవుతున్న ఆరు హామీలను తెలంగాణలో కూడా అమలుచేస్తామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింగపూర్, వల్భాపూర్, కనపర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రాజెక్టులు అని నిర్మించి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కులవృత్తులని బర్లను, గొర్రెలను పంపిణి చేసిందని, సామాన్యుడికి భారమయ్యేలా కరెంట్ చార్జీలు, బస్సుచార్జీలు, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలను పట్టించుకున్న పాపాన పోలేదని, నల్లధనాన్ని వెలికి తీసి పేదవారి బ్యాంకు ఖాతాలో వేస్తానని ఎన్నికల ప్రచారంలో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచారని ఎద్దేవా చేశారు. ఈ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఏ ఒక్క హామీని అయిన కర్ణాటక రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలంగాణలో కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. చైతన్యవంతులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, మొలుగూరి సదయ్య, మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్‌రెడ్డి, ఒడీ. సాహెబ్‌హుస్సేన్, చదువు జైపాల్‌రెడ్డి, అజయ్, జున్నూతుల మధుకర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, పైడికుమార్ కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



పెద్దపల్లి, నవంబర్ 07, (మనం ప్రతినిధి): బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా దాసరి ఉష మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహెంతి కుమారి మాయవతి అశీస్సులతో, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లతో అండదండలతో పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రతి గడ పగడపకు వెళ్లి ప్రజల ఆశ్వీరాదం తీసుకుంటూ వారిచ్చిన దీవెనలతో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు దాసరి ఉష తెలిపారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం, పెద్దపల్లిలో దాసరి మనోహ ర్‌రెడ్డి కుటుంబ పాలన పోవాలన్నా, ఆగ్రవర్ణాల ఆధిపత్యం నుండి విముక్తి చెందాలన్నా ఈఆడబిడ్డను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే మనకు వచ్చే వాటాను మన పెద్దపల్లికి తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు జిల్లా ఉపాధ్యాక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, పెద్దపల్లి పట్టణాధ్యక్షులు రమిళ్ల శారద, ఉపాధ్యక్షులు ఎండి అజీమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాచర్ల బబ్లు, అసెంబ్లీ మహిళ కన్వీనర్ కుక్కకమల, పెద్దపల్లి మండలం మాజీ జెడ్పిటీసీ ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి మండల జడ్పీటీసీ బండారి రాంమూర్తి, పోతని పురుషోత్తం, బొంకూరి సన్ని, భాగ్యలక్ష్మి, రాజం మహంత క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే రామగుండం అభివృద్ధి

- ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానిదే
- కమలం పువ్వుపై ఓటు వేసి గెలిపించాలి
- రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి




గోదావరిఖని, నవంబర్ 07, (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రామగుండం రైల్వే స్టేషన్ ఆధునీకరణతో అభివృద్ధి జరిగిందని రామగుండం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. మంగళవారం 20వ డివిజన్ లోని రామగుండం రైల్వే స్టేషన్, శివాజీ నగర్, అయోధ్య నగర్ లలో ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, స్థానిక ప్రజలు హాజరై సంధ్యారాణికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో గొప్పగా పాలిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించారని అన్నారు. దీని ద్వారా సుమారుగా 80 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. రామగుండంలో బీజేపీని గెలిపిస్తే రైల్వే స్టేషన్ సమీపంలో వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేస్తానని ప్రజలకు తెలిపారు. ఎంతో గొప్పగా పాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిధులతో రామగుండం రైల్వేస్టేషన్ ను మరింత నూతనంగా ఆధునికరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుందనపల్లితో పాటు గ్రామాలలో పార్కులు, గ్రామపంచాయతీ భవనాలు, స్మశానవాటికలు, ఇలా ఎన్నో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రామగుండంలో రాజకీయ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపికి ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ మహిళగా బిజెపికి ఓటు వేసి ఒక అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోబిజెపినాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఐదు నామినేషన్లు




హుజురాబాద్ టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్): హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు తెలిపారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తరపున ఆయన సోదరుడు ఈటెల భద్రయ్య, ఈటెల జమున రెడ్డి తరపున ఈటెల రాజేందర్ సోదరుడు ఈటెల సమ్మయ్య, ధర్మ సమాజ్ పార్టీ తరపున చిలువేరి రమేష్, యుసిసిఆర్ఐ (ఎంఎల్) పార్టీ అభ్యర్థిగా బిసాడి ముకుందరావు, స్వతంత్ర అభ్యర్థిగా సిలీవేరు శ్రీకాంత్ నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం ఇప్పటివరకు 13 నామినేషన్లు దాఖలైనట్లు రాజు పేర్కొన్నారు.

# అన్ని విధాలా అభివృద్ధి, అందరికీ సంక్షేమ ఫలాలు బిజెపితోనే సాధ్యం

- మానకొండూరు బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్
- జోరుగా ప్రచారం

తిమ్మాపూర్, నవంబర్ 07, (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విధాలా అభివృద్ధి, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలందించడం కేవలం బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ మానకొండూరు నియోజకవర్గ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ స్పష్టం చేశారు. దేశాన్ని సమర్ధవంతంగా నడిపిస్తోన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి మద్దతు పలికి రాబోయే ఎన్నికల్లో ఘన విజయాన్నందించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, చేపల కాలనీ, మహాత్మానగర్, తిమ్మాపూర్ గ్రామాలలో మంగళవారం ప్రజాదీవెన యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో స్థానిక సమస్య లపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో మహాత్మానగర్ చేపల కాలనీలోని దాదాపు 30 మంది నిరుపేద కుటుంబాల గుడిసెలను రాత్రికి రాత్రి ఆగమేఘాల మీద తొల గించి, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అక్కడికే వదిలేశారన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మించి ఇస్తామని కూడా హామీ ఇచ్చి గాలికి వదిలేశారని పేర్కొన్నారు. శంకుస్థాపనలు చేసి, హామీలు ఇచ్చి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు డబుల్ బెడ్ ఇండ్లు, 100 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు. గతంలో ఉన్న నివాసాలను తొలగించడంతో కొత్త ఇండ్ల ఇస్తారని ఆశతో ఉన్న బాధిత కుటుంబాలు సొంతంగా ఇండ్లు కట్టుకోలేక,చలికి, ఎండ, వానలకు చేపల కాలనీ వాసులు ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలతో పాటు ఇతర సమస్యల పై ఎన్ని సార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోవడంలేదని కొందరు మహిళలు తనకు తెలిపినట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలెదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వ పరంగా సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్య క్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్య క్షులు పబ్బ తిరుపతి, బోనాల వెంకటేష్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, రామిడి మహేందర్ రెడ్డి, బుర్ర నరేష్, తొర్తి సంతోష్, సిరిసిల్ల నర్సయ్య, రేగుల శ్రీనివాస్, ఎలుక మురళి, అజయ్, ఆవుల వేణు యాదవ్, జక్కుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ సభ్యత్వానికి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసిన సతీష్




మంచిర్యాల, నవంబర్ 07, (మనం న్యూస్ ): బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంతో పాటు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెన్నూర్ మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ పోగుల సతీష్ మంగవారం విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ నియంత పాలనను, అణిచివేతలను, ఆగడాలను తట్టుకోలే కే రాజీనామ చేస్తునట్లు చెప్పారు. తన తండ్రి దివంగత పోగుల మల్లయ్య బిఆర్ఎస్ జండాను తీసుకు వచ్చారని, తాను 2009 లో తెలంగాణా మలిదశ ఉద్యమం చురుగ్గా పాల్గొన్నట్లు గుర్తు చేశారు. తానూ కూడా తెలంగా రాష్ట్రం కోసం దీక్షలు, ఇక్కడి నుంచి ఆసిపాబాద్ వరకు 140 కిలో మీటర్ల పాద యాత్ర చేసానన్నారు. కష్టపడ్డ వారిని 2014 ఎన్నికల్లో పార్టీ గుర్తించలేదని, 2018 ఎన్నికల్లో యువనాయకుడు బాల్క సుమన్ ఇక్కడ పోటీ చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్‌లో చేరానన్నారు. యువత బతుకులు బాగు పడతాయని,ప్రజలకు ఏమన్నా సేవ చేయవచ్చని ఆయన గెలుపు కోసం ఇక్కడి యువత ఎంతో కష్టపడి సుమన్‌ను గెలిపించడం జరిగిందని అన్నారు. అయితే ఆయన తనకు పని చేసినవారిని కాదని, వ్యతిరేకంగా పనిచేసినవారికి మున్సిపల్ చైర్మెన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు, ఆయనను తిట్టిన వారికి కౌన్సిలర్, ఇలా పదవులు కట్టబెట్టారని విమర్శించారు. కష్టపడ్డ వారిని గుర్తించడం లో సుమన్ విఫలం అయ్యారని అన్నారు. ఇక్కడ నల్లాల ఓదెలు కు టికెట్ ఇయ్యక పోతే 2018 ఎన్నికల్లో సుమన్ గెలుపు కోసం తానూ, ఇతర ఉద్యమకారులందరం రాత్రిబగల్లు శ్రమించి గెలిపించుకున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా సరిగా వ్యవహరించలేదని అన్నారు. అందుకే తానూ పార్టీకి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## పక్కా ఇండ్లు కట్టుకున్న అందరికి ఇండ్ల పట్టాలు ఇప్పిస్తాం

- బిజెపి అభ్యర్థి రఘునాథ్



నస్పూర్, నవంబర్ 07, (మనం న్యూస్): నస్పూర్ మున్సిపాలిటి పరధిలో సింగరేణి స్థలాల్లో పక్క ఇండ్లు కట్టుకున్న అందరికి ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులో బీజేపీ మహారాష్ట్ర ఎమ్మెల్యే అశోక్ రాంజీ ఉకే, కర్ణాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ మౌర్య లతో కలిసి ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రచార ం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదో వార్డ్ ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని చెప్పి మోసం చేసింది ఎమ్మెల్యే దివాకర్ రావు అని, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి భూమి ఇవ్వకుండా మోసం చేసింది కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అని తెలిపారు. నాకు ఒక్క అవకాశం ఇస్తే పక్క ఇండ్లు కట్టుకున్న అందరికి కూడా ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత నాది అన్నారు. ఈ కార్యక్రమంలో సత్రం రమేష్, జి.వి ఆనంద్, పనుగంటి మధు, ఈర్ల సాధనందం, సామ్రాజ్ రమేష్, రానవేణి శ్రీను, కుర్రే చక్రి, బద్రి శ్రీకాంత్, గరిగల శ్రీను, అంబాలా సాగర్, సిరికొండ రాజు, తడూరి మహేష్, బుసరపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరు ఎమ్మెల్యే రసమయికి నిరసన సెగ

- చేసిన అభివృద్ధి ఏదని నిలదీసిన నల్లగొండ గ్రామస్థులు

తిమ్మాపూర్, నవంబర్ 07, (మనం న్యూస్): ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తోన్న కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు నిరసన సెగ తగిలింది. ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామానికి వెళ్లిన ఆయనను గ్రామస్థులు నిలదీశారు. ఆయన ప్రచార కార్యక్రమాన్ని అడ్డుకున్న స్థానికులు గత పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే కట్టబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తీవ్ర అసహనానికి లోనైన బాలకిషన్ ప్రజలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

### నియోజకవర్గంలో జోరుగా సాగిన రసమయి ప్రచారం

మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలోని మక్తపల్లి, బాలయ్య పల్లి, నల్లగొండ, కొత్తపల్లి, ఇందిరానగర్, మన్నెంపల్లి, పోరండ్ల, తదితర గ్రామాలలో రసమయి బాలకిషన్ మంగళవారం రాత్రి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డప్పుచప్పుళ్ల, బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరవై ఏళ్ల కాలంలో చేయని అభివృద్ధిని ఇప్పుడు ఏ విధంగా చేస్తారని, కాంగ్రెస్ కు ఓటేస్తే తెలంగాణ మళ్లీ అంధకారంలోకి వెలుతుందన్నారు. అరవై ఏళ్ల కాలంలో కాంగ్రెస్ చేయని అభివృద్ధి ని కేసీఆర్ పదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి చేసి నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గడ్డం నాగ రాజు, ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరికలు



మానకొండూర్, నవంబర్ 07, (మనం న్యూస్): మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామ యాదవ, కురుమ సంఘం సభ్యులు వార్డు సభ్యులు ఆవుల రాజయ్య, బిజెపి గ్రామశాఖ మాజీ అధ్యక్షులు వన్నె గంగరాజు, గోస్కుల సునీల్, ఐలయ్య, శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, వేల్పుల కుమార్ యాదవ్, కుమార్ యాదవ్, శ్రీనివాస్,తిరుపతి, రాజయ్య, గోస్కుల ఐలయ్య, అంజయ్య, కాల్వ రాజయ్య, పొలగాని అనీల్, సందనవేణి నరేష్, రాజు, కుమార్, ఆవుల సతీష్, అనీల్ లతో పాటు 30 మంది నాయకులు మంగళవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, సర్పంచులు మల్లం దీప-లక్ష్మణ్, రొడ్డ పృథ్విరాజ్, సాయవేణి రాజు, ఉప సర్పంచ్ వ్యాట సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లి శంకర్, గాజుల దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ సమక్షంలో వివిధ పార్టీల సీనియర్ నాయకుల చేరికలు



మంచిర్యాల, నవంబర్ 07, (మనం న్యూస్): బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల సీనియర్ నాయకుల చేరికలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చెన్నూర్ నియోజక వర్గంలోని కార్మిక క్షేత్రం అయిన మందమర్రి పట్టణంలో జరిగి బారసా సభలో మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు బోడ జనార్ధన్, ఇంకో కాంగ్రెస్ నాయకులు డాక్టర్. రాజా రమేష్ , షర్మిల తెలంగా పార్టీ వై.ఎస్.ఆర్.టి.పి చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ దుర్గం నగేష్, బీజేపీ ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పత్తి శీను చేరారు. గులాబీ బాస్ వీరందికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న



జమ్మికుంట, నవంబర్ 07, (మనం న్యూస్): తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16,18,19,20, 22,27 వార్డులలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను గడపగడపకు తిరిగి వివరిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, అరుకాల కార్తీక్, వార్డ్ అద్యక్షులు పందిళ్ళ శంకర్, పైతారి శ్రీకాంత్, దన్యాకుల మనోజ్ రెడ్డి, చిలువేరు రాజమౌళి, దొడ్డే నవీన్,లోనికి అంజి, కాంగ్రెస్ నాయకులు జున్నూతుల మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో కాంగ్రెస్‌లోకి కొనసాగుతోన్న వలసలు



మంచిర్యాల, నవంబర్ 07, (మనం న్యూస్ ): చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వివేక్ వెంకటస్వామి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిల నుంచి అనేక మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పంచన చేరుతున్నారు. తాజాగా మంగళ వారం జైపూర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, యువనేత అంబల సంపత్ రెడ్డి, వార్డ్ సభ్యులు తరిగిరాల శ్రవణ్ కుమార్, గద్దల మల్లేష్‌తో పాటు యువకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి వివేక్ వెంకటస్వామి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వయోవృద్ధుల వైద్య శిబిరం



తిమ్మాపూర్, నవంబర్ 07, (మనం న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో మంగళవారం క్యాన్సర్ డే సందర్భంగా వయోవృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది వృద్ధులకు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ పి.కేశవ రెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, ట్రెజరర్ పి.శ్రీహరి రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. ఎంఎల్ఎన్ రెడ్డి, మొగిలిపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుల్లా రావు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## బాన్సువాడ అభ్యర్థిగా పోచారం నామినేషన్ దాఖలు




బాన్సువాడ, నవంబర్ 07, (మనం న్యూస్): బాన్సువాడ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి తరపున ఆయన తనయుడు భాస్కర్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న నేప ్యంలో ఆయన తనయుడు ద్వారా నామినేషన్లు పత్రాలను సమర్పించారు.

## బిజెపిలో చేరిన వంద మంది యువకులు




మంచిర్యాల, నవంబర్ 07, (మనం న్యూస్): కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు చెందిన దాదాపు వంద మంది యువకులు మంగళవరం మంచిర్యాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి సమక్షంలో బిజెపిలో చేరారు. అదేవిధంగా దండేపల్లి మండలం మాదాపూర్, మ్యాదరిపేట గ్రామాలకు చెందిన ముగ్గురు మాజీ వార్డు మెంబర్లు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమరంలోపార్టీలోచేరినవారికి రఘునాథ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన వారు మాట్లాడుతూ మంచిర్యాల అసెంబ్లీ యువ నేత రఘునాథ్ తోనే అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం సాధ్యం అవుతుందనే నమ్మకంతో తము బీజేపీలో చేరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి యువ నాయకుడు రఘునాథ్ గెలుపు కోసం తామంతా కృషి చేస్తామన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ఆశీర్వదించండి



వెల్గటూర్, నవంబర్ 07, (మనం న్యూస్): అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని గొడిసెల పేట గ్రామ చెన్న కేశవ ఆలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం ఎస్సి కాలనీలో మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముస్కు కవితా దేవేందర్ రెడ్డి, గౌరి చిరంజీవి, గంధం రవి,ముంజ మొగిలి,ప్రభంజన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



నిజామాబాద్ రూరల్, నవంబర్ 07, (మనం న్యూస్): నిజామాబాద్ రూరల్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్ధతుగా ఆ పార్టీలోకి భారీ వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్‌తో పాటు వివిధ కుల సంఘాలకు చెందిన మొత్తం 622 మంది బిఆర్ఎస్‌లో చేరారు. జక్రాన్ పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన 100 మంది, తొర్లికొండ గ్రామానికి చెందిన 300 మంది యువకులు, కార్యకర్తలు, మహిళలు, డిచ్ పల్లి కి చెందిన 150 మంది ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, 40 మంది అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, 30 మంది గ్రామ వృద్ధుల సంఘం సభ్యులు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ వారికి గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# పోచారానికి అడుగడుగునా ఘన స్వాగతం

- మద్దతు తెలుపుతూ తీర్మాణాలు



బాన్సువాడ, నవంబర్ 7, (మనం న్యూస్): శాసనసభాపతి, బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు అడుగడుగున ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రుద్రూరు మండలం అంబం, అక్బర్ నగర్, చిక్కడపల్లి, రాణంపల్లి, సిద్దాపూర్, రాయకూర్ క్యాంప్, రాయకూర్, సులేమాన్ నగర్ లలో ప్రచారం నిర్వహించిన ఆయనకు ఆయా గ్రామాల్లోని మహిళలు మంగళహారతులతో ఎదురేగారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌లాగ దేశంలో ఇంకా 28 మంది ముఖ్యమంత్రులున్నారని కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో మరే రాష్ట్రంలో కూడా అమలుకావడం లేదన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు వంటి పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రం కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన సూచించారు. రాష్ట్రంలో అత్యధికంగా బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు అయ్యాయన్నారు. మిగిలిన పేదలకు మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకంలో ఇంటిని మంజూరు చేస్తానని తెలిపారు. స్వంత స్థలం లేని పేదలకు ప్రభుత్వ స్థలం ఇచ్చి అందులో గృహలక్ష్మి ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా పేదలు ఎంతమంది కట్టుకుంటాం అన్నా మంజూరు చేస్తాను అని ఆయన స్పష్టం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో గుడిసెలు లేని గ్రామాలు, తండాలు ఉండేలా అభివృద్ధి సాగుతోందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని మీ అందరి మద్దతు, సహకారంతో బిఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గంలో, రాష్ట్రంలో విజయం సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందరూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ అక్బర్ నగర్ ఎస్సి ,బిసి మైనారిటీలు, సిద్దాపూర్, రాయకూర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మాణాలు చేశారు.



## కాంగ్రెస్‌లో చేరిన గుత్ప సర్పంచ్ చిన్నన్న



ఆర్మూర్, నవంబర్ 7, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుత్ప గ్రామ సర్పంచ్ గంట చిన్నన్నతో పాటు వార్డు సభ్యులు సంతోష్, నాగు, కే.సంతోష్, పలువురు బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి వినయ్‌కుమార్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కొనసాగే చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు.

## బిజెపి అభ్యర్థి సూర్యనారాయణ ఇంటింటా ప్రచారం



నిజామాబాద్, నవంబర్ 7, (మనం న్యూస్): నగరంలోని 41 వ డివిజన్‌లో చంద్రశేఖర్ కాలనీలో బిజెపి అభ్యర్థి ధనపాల్ సూర్యనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షులు బస్వా లక్ష్మినరసయ్యతో కలసి మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి చేసిన అని చెప్పు కోవడం కాదు నగరం లో మురికి కాలువ పరిస్థితి దారుణం ఉందని అన్నారు 9 సంవత్సరాల పాలనాలో చేసిన అభివృధి ఎం లేదన్నారు నగరం లో సుందరికరణ పేరిట వేల కోట్లు దోచుకున్నారు అన్నారు ఇప్పటివరకు ఒక్క డబల్ బెడ్ రూమ్ అందచేయలేదు అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు నిజామాబాదు అర్బన్‌లో పార్టీ కార్యకర్తలకి ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాను అన్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజి తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఎన్ని ఏర్పాటు చేశారో చెప్పాలని ఆఖి అభ్యర్థికి ప్రశ్నించరు అన్నారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టింది అన్నారు ఉచిత రేషన్, కరోనా సమయంలో ఉచిత వాక్సిన్, ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో పథకాలను మోదీ ప్రభుత్వం పేదల కు అవసరం అయ్యే పథకాలను తీసుకువచ్చారు. ఒక్క సారి అర్బన్‌లో భారతీయ జనత పార్టీ అభ్యర్థి గా తనను అశీర్వదించి గెలిపిస్తే, అవినీతి, కమిషన్‌లులు లేకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూరుగుల ఇందిరా వినోద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, కార్పొరేటర్ ఎర్రం సుదీర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, పవన్ ముందడ, ప్రతాప్ రెడ్డి బిజెపి నాయకులు డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు ముందంజ

భీమదేవరపల్లి, నవంబర్ 7, మనం న్యూస్ : భీమ దేవరపల్లి మండలం లోని కొప్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం మొద లుపెట్టారు పది సంవత్సరాల పాలనలో ప్రజలు చాలా నష్టపోయారని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించు కొని పేదలకు అండగా ఉండే పార్టీని ఆదరించాలని ఇంటింటికి ఆరు గ్యారెంటీ లను, నవ వధువుకు లక్ష రూపాయలు తులం బంగారం ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేస్తున్నారు ప్రజల నుండి వస్తున్న స్పందనకు కాంగ్రెస్ సభ్యులు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రచారంలో స్పీడును పెంచారు. బీసీ నేత పొన్నం ప్రభాకర్ ఉద్యమ నేత ను గెలిపించుకుంటే నియోజకవర్గంలో అభివద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉషా కోయిల ప్రకాష్, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, మీసా మహేష్, పొద్దుల సంపత్, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షకీల్‌ను అనర్హుడిగా ప్రకటించాలి

- డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి



నిజామాబాద్, నవంబర్ 7, (మనం న్యూస్): ఎమ్మెల్యే షకీల్ కు సంబంధించిన రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై ఇప్పుడైనా అధికారులు స్పందించి, ఆయను ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హుడిగా ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో బోధన్ నియోజకవర్గంలోని రైస్ మిల్లుల్లో జరిగిన అవినీతిపై పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణుతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అండదండలతో గత తొమ్మిది సంవత్సరాలుగా బీర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు పోరాటం చేస్తుందన్నారు. వాటిలో ముఖ్యమైన అంశం రైస్ మిల్లులో జరిగిన అవినీతి గురించి గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఛాంబర్ ను ముట్టడించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాకు సంబంధించి ఏడు రైస్ మిల్లులకు ప్రభుత్వం 400 కోట్ల రూపాయల ధాన్యాన్ని కేటాయించిందని ఆ ధాన్యం రికవరీ కాకపోతే ఆయా రైస్ మిల్లుల పైన 9 కోట్ల జరిమానా కూడా విధించిందని మాకున్న సమాచారమని ఆయన అన్నారు. అసలు ఆయా రైస్ మిల్లులకు ప్రభుత్వం ఎంత ధాన్యం కేటాయించింది కేటాయించిన ధాన్యంలో ఎంత రికవరీ చేసింది రికవరీ కాకపోతే ఆయా రైస్ మిల్లులపై ఎంత డబ్బును జరిమానా కింద వసూలు చేసిందో పూర్తి సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగామని అలాగే ఎలక్షన్ కమిషన్కు కూడా ఫిర్యాదు చేశామని ఆయన అన్నారు. ఈ రైస్ మిల్లులో దాదాపు 150 కోట్ల అవినీతి జరిగిందని మా యొక్క అంచనా అని రైస్ మిల్లులో అవినీతి జరిగిందని గత ఆరు నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ రైస్ మిల్లులో ఉన్న ధాన్యాన్ని ఇంకో రైస్ మిల్లుకు ట్రాన్స్ఫర్ చేశామని బూటకపు మాటలు చెప్తున్నారు అని ఆయా రైస్ మిల్ లో మిగిలిన ధాన్యాన్ని ఏ ఏ రైస్ మిల్లులకు ఎంత ట్రాన్స్ఫర్ చేశారో పౌరసరఫరాల శాఖ మాకు పూర్తిస్థాయి సమాచారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతి చేసిన సొమ్మును విచ్చలవిడిగా ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని జిల్లాలో ఒక్కో ఎమ్మెల్యే ది ఒక్కో ప్రత్యేక అవినీతి దందా అని ఒకరు భూకబ్జాలు మరొకరు ఇసుక దందా మైనింగ్ దందా మరొకరు రైస్ మిల్లుల దందాతో బోధన్ ఎమ్మెల్యే ప్రజా సొమ్మును సొంత ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. తాము 6 నెలలుగా రైస్ మిల్లులో జరుగుతున్న అవినీతిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చినప్పటికీ ఏ ఒక్కరు కూడా స్పందించలేదని కనీసం ఇప్పుడైనా రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ ఎన్నికల కమిషన్ చేతిలో ఉన్నందున అధికారులపై ప్రజా ప్రతినిధుల ఒత్తిడి లేనందున పారదర్శకంగా ఈ రైస్ మిల్లుల లో జరిగిన అవినీతిపై విచారణ జరిపి సొమ్మును దుర్వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని అప్పుడు రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని ఈ అవినీతి కుంభకోణంలో ఎంత పెద్ద ప్రజాప్రతినిదైనా ఎలాంటి అధికారి ఉన్న వారిని కచ్చితంగా శిక్షించి తీరుతామని కావున ప్రస్తుతం ఉన్న అధికారులు అలసత్వం వహించకుండా ఈ యొక్క రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. టి పి సి సి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అవినీతి పరిపాలన కొనసాగుతుందని దళిత బందులో ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకుంటున్నారని సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ చెప్పడాన్ని బట్టి రాష్ట్రంలో అవినీతి ఏ రకంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఎమ్మెల్యే షకీల్‌కు సంబంధించి రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ గారు గాని అడిషనల్ కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారి తక్షణమే స్పందించి అసలు ఆయా రైస్ మిల్లులకు ఎంత ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించారు ఆయా ధాన్యాన్ని రైస్ మిల్లులు రికవర్ చేయకపోతే వాటిపైన ఎంత జరిమానా విధించారు ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లు నుండి ఇంకో రైస్ మిల్లు కు ఎంత ధాన్యాన్ని ట్రాన్స్ఫర్ చేశారు ఒకవేళ ధాన్యాన్ని రికవరీ చేయకపోగా ఆయా రైస్ మిల్లుల పై వసూలు చేసిన తొమ్మిదిన్నర కోట్ల కు సంబంధించి వివరాలను బహిర్గతం చేయండని ఆయన అధికారులు కోరారు. రైస్ మిల్లులో జరిగిన అవినీతిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తున్నామని త్వరలోనే రైస్ మిల్లులో జరిగిన అవినీతిలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ గారి ప్రత్యక్ష ప్రమేయం ఉన్నందున ఆధారాలతో సహా బోధన్ ఎన్నికల అధికారిని కలిసి బోధన్ నియోజకవర్గం అభ్యర్థిగా షకీల్‌ను అనర్హుడిగా ప్రకటించాలని ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమర్తి గోపి,సాయిలు,కైసర్,నరేంద్ర సింగ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


# భార్య, కూతురు చేతిలో వ్యక్తి హతం

సిరిసిల్ల అర్బన్, నవంబర్ 7, (మనం న్యూస్): సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మానవత్వం మంట కలిసిన సంఘటన జరిగింది. సొంత భర్తను భార్య, కూతురు మంగళవారం గొంతు కోసి అతి దారుణంగా హత్య చేసి మృత దేహాన్ని ఇంటి లోనే గొయ్యి తీసి పాతి పెట్టాలని ప్రయత్నించి విఫలం అవ్వడంతో పెట్రోల్ పోసి తగల పెట్టిన దారుణమైన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది.. సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ వివరాల మేరకు స్థానిక శివనగర్ కు చెందిన రేచర్ల ప్రకాష్ రావు అనే వ్యక్తి అనుమాన స్పదంలో మృతి చెందాడని అంత క్రియలు అనుమాన స్పదంగ జరిగాయని ఈ నెల 4వ తేదీన శాంతి కుమార్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరపగా ప్రకాష్ రావు జల్సాలకు అలవాటు పడి డబ్బులు ఖర్చు చేస్తూ భార్య స్వప్న, కూతురు ఉష శ్రీ లను అక్రమ సంబంధాల నేపంతో అనుమానాలు వ్యక్తం చేయగా భార్య, కూతురు ఎలాగైనా అడ్డు తొలగించు కావాలని ఈ నెల 1వ తేదీన అర్ధ రాత్రి ప్రకాష్ రావు నిద్రలో ఉండగా కూతురు దిండు తో మొకం పై నిమురగ భార్య కత్తితో గొంతు కోసి హతమార్చారని తెలిపారు. మృత దేహాన్ని కత్తులతో, గొడ్డలితో ముక్కలు ముక్కలుగా చేసి వేరే ప్రదేశాలకు తరలించారని ప్రయత్నించారు. కుదరక పోవడంతో ఇంటిలోనే గొయ్యి తీసి పాతి పెట్టాలని రెండు సార్లు ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. తుదకు మృత దేహం పై పెట్రోల్ పోసి తగలబెట్టారు. మృత దేహం పూర్తిగా కాలాక పోవడంతో దుర్వాసన రావడంతో బంధువుల సహాయంతో మృత దేహాన్ని ఖననం చేశారు. కేస్ దర్యాప్తులో భాగంగా స్వప్న, ఉష శ్రీ లకు విచారించగా తామే హత్య చేసినట్లుగా ఒప్పుకున్నారు. నిందుల వద్ద హత్యకు ఉపోయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.




# మంత్రి గంగులకు నిరసన సెగ

- అభివృద్ధి, సంక్షేమం ఎక్కడుందని మహిళల నిలదీత
- కూడు, గూడు లేకుండా యాతన అనుభవిస్తున్నామని ఆగ్రహం



కరీంనగర్ బ్యూరో, నవం బర్ 7, (మనం న్యూస్): మంత్రి, కరీంనగర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌కు నిరస న తగిలింది. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం మందులపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో స్థానిక మహి ళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా తమ గ్రామ పరిస్థితి, తమ జీవితాలు ఎలా ఉన్నాయో, ఇప్పుడూ అలానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, నిలువ నీడ కల్పించలేదని వ్యాఖ్యానించారు. తినడానికి తిండి లేక, ఉండేందుకు ఇ ళ్లు లేక నానా ఇబ్బందులు పడుతు న్నామన్నారు. రోడ్లు వేశామని, అభివృద్ధి జరిగిందని ప్రకటించు కుంటున్నారు.. మేము రోడ్ల మీద నీరు తాగి, అక్కడే పడుకోవాలా అని ప్రశ్నించారు. దీంతో పలువురు బిఆర్ఎస్ కార్య కర్తలు వారిని సము దాయించారు.

### వీడియో చిత్రీకరిస్తోన్న జర్నలిస్టుపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు

మహిళలు నిరసన వ్యక్తం చేస్తోన్న ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయునిపై పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు దాడికి దిగారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు నిలదీస్తోన్న తతంగాన్ని చిత్రీకరిస్తోన్న ఓ ఛానల్ విలేకరి గడ్డం నరేష్ పై కార్యకర్తలు దాడికి యత్నించి, అతని సెల్ ఫోన్‌ను లాక్కుని బెదిరింపులకు గురి చేశారు. దీంతో సదరు పాత్రికేయుడు వారి వద్ద నుంచి ఫోన్‌ను తీసుకుని అక్కడ నుంచి పారిపోవాల్సి వచ్చింది. అనంతరం తనపై జరిగిన దాడిని వివరిస్తూ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్యారంటీ పథకాల అమలు



మొగుళ్లపల్లి, నవంబర్ 7, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన ప్రజా దీవెనయాత్రలో భాగంగా మంగళవారం రోజు మండలంలోని అప్పయ్యపల్లి, కోర్కిశాల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఆయా గ్రామాల మహిళలు మంగళ హారతులు ఇచ్చి, బంతిపూలు, కోలాటలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో గండ్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆశీర్వధించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు పాలేరు కన్నా మిన్నగా సేవ చేస్తానని, ఇటీవల అకాల వరదలతో నియోజకవర్గంలోని చాలా గ్రామాలు తీవ్రంగా నష్టపోతే, వారిని పరామర్శించకపోగా ఆదుకున్న పాపాన పోలేదన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయడానికి వస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమార్, గౌరవ అధ్యక్షుడు పడదెల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కాంగ్రెస్ నాయకులు మలసాని రాజేశ్వరరావు, చేలికా రాజలింగం, దానవేణి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



నర్మెట్ట, నవంబర్ 7, మనం న్యూస్ : బిజెపి తోనే దేశంలో అభివద్ధి సాధ్యమవుతుందని కేంద్ర రాష్ట్రాలలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అన్ని వర్గాల వారు అభివద్ధి చెందుతారని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ అన్నారు. హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోడి బీసీల ఆత్మగౌరవ సభకు పార్టీ నాయకులతోకలిసి బయలుదేరిన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేంద్రం అందిస్తున్నవేనని రైతులకు 50 శాతం సబ్సిడీలో ఎరువులు ట్రాక్టర్లు బిజెపి సర్కార్ అందిస్తున్నదేనని గత నాలుగేళ్ల నుండి ఉచిత గా బియ్యం గ్రామ పంచాయతీలకు నిధులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూపాయలు మూడు లక్షలు సీసీ రోడ్లు ఉపాధి హామీలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమే అని ఆ నిధులు తమవే అన్నట్టుగా టిఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. బీసీ లకు రాజ్యాధికారం ఎస్సీ ల వర్గీకరణ ఒక బీజేపీతోనే సాధ్యమని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ టిడిపి బీఆర్ఎస్ లకు పాలన చూశారని ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు జనగామ జిల్లా కోసం పోరాడి జైలుకెళ్లిన స్థానిక నాయకుడైన బిజెపి అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభకు వెళ్లిన వారిలో సుఖం అనిల్ కుమార్, జహంగీర్, సిద్దులు, యాదగిరి, మధు, సంతోష్, పోట్రాజు, చెవుల రాజు, మోహన్, బాజా సంపత్, అవినాష్, అరవింద్, శ్రీనివాస్, రంజిత్, కిరణ్, నాగేష్, కష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## గ్రామాలల్లో జోరుగా కాంగ్రెస్ గడప గడపకు ప్రచారం



లింగాల ఘనపురం, నవంబర్ 7, మనం న్యూస్ : స్టేషన్ ఘణపుర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు మండలంలోని అన్ని గ్రామాలల్లో జోరుగా ప్రచారం నిర్వహింస్తున్నారు అందులో భాగంగా మండలంలోని బండ గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గురించి వివరిస్తూ అభ్యర్థి ఇందిర ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివ), జిల్లా నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు అనిల్, మండల యూత్ అధ్యక్షులు సంపత్, ప్రచార కార్యదర్శి మోహన్, లింగాల ఘనపూర్ సర్పంచ్ విజయ మనోహర్, ఎంపిటిసి బిక్షపతి, గ్రామ అధ్యక్షుడు వేమల్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పజ్ సంజీవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కా రామయ్యను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వరంగల్, నవంబర్ 7, మనం న్యూస్ : మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త, పాలకుర్తి నియోజకవర్గం గూడూరు కు చెందిన, హైదరాబాద్‌లో ఉంటున్న చుక్కా రామయ్య ను వారి ఇంటికి వెళ్ళి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఆయనతో కొద్ది సేపు మాట్లాడి, ఆయన యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తాను పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు చెప్పారు. త్వరలోనే వచ్చి కలుస్తామని మాట ఇచ్చారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, గతంలోనూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చుక్కా రామయ్యను కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వయోభారంతో వచ్చిన సమస్యలతో సతమతం అవుతున్న రామయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# దుబ్బాక పులి రఘునందన్‌రావు

- రాష్ట్రంలో బీజేపి గెలుపు దుబ్బాక నుండే మొదలు
- బీజేపి జాతీయ అధికార ప్రతినిధి డా. సంబిత్ పాత్రా
- దుబ్బాక ప్రజల ఆశీస్సులతో మరోసారి బీజేపిదే గెలుపు
- నామినేషన్ దాఖలు చేసిన దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు

దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్): ప్రజల పక్షాన నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ దుబ్బాకకు రావాల్సిన నిధులు ప్రభుత్వం మెడలు వంచి తెప్పిస్తూ అభివృద్ధి చేస్తూ రఘునందన్‌రావు దుబ్బాక నియోజకవర్గ పులిగా మారారని, ఈ పులి ముందు ఎవరైనా పిల్లులే అని బీజేపి జాతీయ అధికార ప్రతినిధి డా. సంబిత్ పాత్రా పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భం





గా దుబ్బాక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్‌రావు మంగళవారం రోజున మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి డా. సంబిత్ పాత్రాలతో కలిసి దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్‌కు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా డా. సంబిత్ పాత్రా మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో దుబ్బాకలో బీజేపి గెలుపుతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపికి బలం పెరిగిందని, తదనంతరం జరిగిన జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో నాలుగు సీట్లు ఉన్న బీజేపి ఏకంగా 48 సీట్లు సాధించడానికి పునాది దుబ్బాకే అన్నారు. ఇప్పుడు 2023లో సైతం రాష్ట్ర వ్యాప్తంగా బీజేపి గెలుపునకు దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి గెలుపే నాంది కానుందని, దుబ్బాక పులి రఘునందన్‌రావు గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. తాను హైదరాబాద్ నుండి వస్తుండగా దుబ్బాక నియోజకవర్గంలోకి అడుగుపెట్టినప్పటి నుండి నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం సైతం ప్రజలు, మహిళలు రఘునందన్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించడంతోనే ఆయన గెలుపు ఖాయమైందన్నారు. అనంతరం బీజేపి అభ్యర్థి



రఘునందన్‌రావు మాట్లాడుతూ 2020 నవంబర్ ఉప ఎన్నికల్లో వచ్చిన ఫలితాల ద్వారా తనకు ఇచ్చిన కాస్త సమయంలోనే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజల ఆశీస్సులే తనను మరోసారి గెలిపిస్తాయన్నారు. అధికారంలోకి రాకముందు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను విస్మరించారన్నారు. కానీ దళితుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి స్వయంగా ప్రధాని మోదీయే ఈ నెలలో రెండుసార్లు రాష్ట్రంలో పర్యటించి వారికి శుభవార్తను ప్రకటించనున్నారని, దీంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న ఆందోళనకు తెరపడనుందన్నారు. అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి నాయకులు, కార్యకర్తల కృషి పట్టుదలతోపాటు ప్రజల ఆశీస్సులతో తాను మరోసారి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి పూర్తిస్థాయిలో అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నామినేషన్‌కు ముందుగా తమ స్వగ్రామం బొప్పాపూర్‌లో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించిన అనంతరం దుబ్బాక మారెమ్మతల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్‌కు బయల్దేరారు.

## బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థిగా పద్మా దేవేందర్‌రెడ్డి నామినేషన్



పాపన్నపేట, నవంబర్ 07, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మాధవరెడ్డిగారి పద్మా దేవేందర్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌కు అందించారు. అంతకుముందు పద్మారెడ్డి స్వగ్రామం కోనాపూర్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకున్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాగా 2001 నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న పద్మ దేవేందర్‌రెడ్డి మొట్టమొదటి సారిగా రామాయంపేట జెడ్పిటిసిగా బరిలో నిలిచి గెలుపొందారు. 2018, 2019లలో ఓటమి పాలయ్యారు. ఆమె వెంట ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, పార్టీ ఎన్నికల ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న నామినేషన్‌ల ప్రక్రియ

- దుబ్బాక స్థానానికి నేటి వరకు పది నామినేషన్‌ల దాఖలు

దుబ్బాక టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్) : రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా దుబ్బాక నియోజకవర్గ స్థానానికి బరిలో నిలిచేందుకు ఆయా పార్టీలతోపాటు పలువురు స్వతంత్రులు నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. కాగా మంగళవారం రోజున నాలుగు నామినేషన్‌లు దాఖలైనట్లు దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతా పార్టీ తరుపున మాధవనేని రఘునందన్‌రావు, బహుజన సమాజ్‌వాది పార్టీ తరుపున సలకం మల్లయ్య, యుగతులసి పార్టీ తరుపున ఆది వేణుగోపాల్, ప్రజా ఏక్తా పార్టీ తరుపున దుత్పల నరేష్‌లు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు. కాగా నేటి వరకు పూర్తిగా పది నామినేషన్‌లు దాఖలైనట్లు ఆమె తెలిపారు.

## నిధుల అవకతవకలపై లోకాయుక్త సీరియస్

- సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు నోటీసులు
- కిష్టంపేట గ్రామ కార్యదర్శి నుండి రూ. 87,504 రికవరీ



సిద్దిపేట అర్బన్, నవంబర్ 07, (మనం న్యూస్): సిద్దిపేట జిల్లా పరిధిలోని కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీలో నిధుల గోల్‌మాల్‌పై లోకాయుక్త ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సిసిఆర్ సంస్థ జిల్లా బాధ్యులు గుండ్ల శివచంద్రం రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ సాజిద్ తెలిపారు. మంగళవారం రోజున సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోవారు మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్స్ రైట్స్ సంస్థ సభ్యులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గత సంవత్సరం ఆర్‌టిఐ చట్టం ద్వారా గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ నిర్వహించడం జరిగిందని, నిధుల అవకతవకలపై జిల్లా పంచాయతీ అధికారి, లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయమై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని జిల్లా పంచాయతీ అధికారికి లోకాయుక్త నోటిసులు జారీ చేయడంతో ఎంక్వైరీ ప్రారంభించారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ సెక్రటరీ వద్ద ఉన్న 87, 504 వేలు రికవరీ చేసినట్లు జిల్లా అధికారి లోకాయుక్తకు తెలిపారన్నారు. 46,17,121 రూపాయల నిధుల వినియోగంపై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా అధికారి లోకాయుక్తకు తెలిపారన్నారు. స్పందించని యెడల వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సభ్యులు రాజు, ఇలియసుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు బిఆర్ఎస్

- డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి



కొండపాక, నవంబర్ 07, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మారుపేరు, కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ ప్రభుత్వం అని డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దేవి రవిందర్ అన్నారు. మంగళవారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరాయన్నారు. మరోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, మాజీ ఎంపిపి అనంతుల పద్మ నరేందర్, స్థానిక సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, ఎంపిటిసిలు గురజాడ బాలాజీ, నాయకులు గోనె శ్రీనివాస్, పిల్లి నాగరాజు, ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తా
- నామినేషన్ వేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు
- జనసంద్రమైన జనగామ



కొమురవెల్లి, నవంబర్ 07, (మనం న్యూస్): జనగామ సమగ్రాభివృద్ధికి పని చేస్తానని, నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవకుడిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ బిఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం జనగామ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. మహిళలు మంగళహారతులతో, బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు యువత భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా అభిమానులు నృత్యాలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జనగామ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు. నియోజకవర్గ పెద్దలు పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, బోడకుంటి వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు, సిద్ధిరాముల, పోకల జమున, టౌన్ అధ్యక్షులు సురేష్ నాయకత్వంలో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశానని పేర్కొన్నారు. జనగామ సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా బిఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. జనగామ నియోజకవర్గం ఇప్పటి వరకు చాలా అభివృద్ధి చెందిందని, ఇంకా అభివృద్ధి కావాలని, సీఎం కేకేసీఆర్ సహకారం, నియోజకవర్గ పెద్దల సలహాలు, సూచనలతో అభివృద్ధిని వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రజల సంపూర్ణ సహకారంతో జనగామ ఎమ్మెల్యేగా తప్పకుండా గెలుపొందుతానన్న విశ్వాసం తనకుందన్నారు. నియోజకవర్గ పెద్దల సహకారంతో ఎన్నికల రణరంగంలో దిగుతానని, ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులుగా ఉన్న వారి సలహాలు, సూచనలు పాటిస్తూ జనగామపై బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తానని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రణాళికతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జనగామకు చెందిన ప్రజాప్రతినిధుల సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పని చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తొగుట సర్పంచ్ కొండల్‌రెడ్డి

- సాదరంగా ఆహ్వానించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, నవంబర్ 07, (మనం న్యూస్): మండల కేంద్రమైన తొగుట గ్రామ సర్పంచ్ పాగల కొండల్‌రెడ్డి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, దశమంత్‌రెడ్డి, పబ్బతి దయాకర్‌రెడ్డి, ముచ్చర్ల మల్లేశం, గోవర్ధనగిరి, బిఆర్ఎస్ వార్డు సభ్యులు ఉప్పరి లింగం, ఎల్లారెడ్డిపేట యూత్ సభ్యులు మన్నె లక్ష్మణ్, నర్మెట ప్రశాంత్, నాంపల్లి శేఖర్, అల్లమెల్లి నాగరాజు, కొత్త హరీష్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా వారికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట సర్పంచ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తొగుట మండలంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద మొత్తంలో ఆధిృత రావడానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో దుబ్బాకలో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి తిరిగి పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపిపి గంట రేణుక రవిందర్, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ బుర్ర నర్సింలు గౌడ్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి, తొగుట మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు, జిల్లా నాయకులు ఎన్నం భూపాల్‌రెడ్డి, బూస నిరంజన్‌రెడ్డి, ఫిషర్‌మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షులు సిద్ధి శ్రీనాకర్‌రెడ్డి, ముచ్చర్ల కనకయ్య, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సారథికే టికెట్టు

- ఉత్కంఠకు తెర... దూదికే అవకాశం
- స్థానిక నేతల్లో ఆనందం

సిద్దిపేట, నవంబర్ 07, (మనం న్యూస్ ప్రతినిధి): నామినేషన్‌ల పర్వం మరికొద్ది గంటల్లో ముగుస్తున్న వేళ ఎట్టకేలకు భారతీయ జనతా పార్టీ నాలుగో విడత లిస్టులో ఉత్కంఠకు తెర దించింది. మొదటి మూడు విడతల్లో సిద్దిపేట అభ్యర్థి పేరు ఉంటుందని ఆశించిన కార్యకర్తల ఆశలను వమ్ము చేస్తూ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఒకదశలో కార్యకర్తల్లో నైరాశ్యం పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జనసేనతో స్నేహపూరిత ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో సిద్దిపేట టిక్కెట్‌ను జనసేనకే కేటాయిస్తారన్న ఊహాగానాలూ వెలువెత్తాయి. గత రెండు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీయే తన ఊపిరిగా పని చేస్తున్న యువకుడు దూది శ్రీకాంత్‌రెడ్డికి టికెట్ వస్తుందని మొదట ఆశించినప్పటికీ మూడు విడుదల జాబితాల్లోనూ సిద్దిపేట పేరు లేకపోవడంతో అసలు శ్రీకాంత్‌రెడ్డికి టికెట్ వస్తుందా లేదా అన్న అయోమయం నెలకొంది. ఏబివిపి, భారతీయ జనతా యువమోర్చ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుతం జిల్లా సారథిగా కొనసాగుతున్న నాలుగు పదుల యువకుడు దూది శ్రీకాంత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని స్థానిక నేతల నుండి ఎంత ఒత్తిడి ఎదురైనా అధిష్టానం టిక్కెట్ పేరును ప్రకటించడంలో నాన్చుతూ వచ్చింది. ఈ క్రమంలో కొంతమంది గత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సైతం పార్టీని వీడారు. సిద్దిపేట టిక్కెట్టుపై రాష్ట్ర స్థాయిలో జరిగిన అంతర్మథనంలో హరీష్‌రావును ఢీకొట్టే సరైన అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డే అని గ్రహించి నాలుగో విడత లిస్టులో పేరును ఖరారు చేసింది. నియోజకవర్గ సమస్యలపై పూర్తి పట్టు ఉన్న శ్రీకాంత్‌రెడ్డి న్యాయవాద వృత్తినీ పూర్తి చేశాడు. గతంలో కౌన్సిలర్‌గా పని చేసి ఫ్లోర్ లీడర్‌గా పని చేసిన అనుభవమూ ఉంది. చిన్నప్పటి నుండి సిద్దిపేటలోనే



విద్యాభ్యాసాన్ని కొనసాగించిన శ్రీకాంత్‌రెడ్డికి బంధుమిత్రుల గణము, సంఖ్య ఎక్కువే. గత ఎన్నికల్లోనే టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపడ్డ శ్రీకాంత్‌రెడ్డి ఎట్టకేలకు అధిష్టానం ఆశీస్సులు పొంది టిక్కెట్ పొందగలిగాడు. సిద్దిపేటలో తిరుగులేని శక్తిగా వెలుగొందుతున్న హరీష్‌రావును ఏ విధంగా ఎదుర్కొంటాడన్నదే వేచి చూడాల్సిన అంశం.

**- స్థానిక నేతల సంబరాలు**

కరుడుగట్టిన కాషాయవాదిగా పేరున్న శ్రీకాంత్‌రెడ్డి గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలతోపాటు హిందూ ధార్మిక కార్యకలాపాల్లో ముఖ్యపాత్ర పోషిస్తూ వచ్చాడు. ఏ కార్యక్రమం జరిగినా శ్రీకాంత్‌రెడ్డి లేని కార్యక్రమం జరిగింది లేదంటే అతిశయోక్తి కాదు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించడంలో కానీ, దత్తాత్రేయ వారసత్వాన్ని కొనసాగిస్తూ అలాయ్‌బలయ్ నిర్వహించడంలో కానీ, ఇటీవల వీర హనుమాన్ జయంతి శోభాయాత్రను నిర్వహించడంలో గానీ శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపును పొందారు. ఏదేమైనా కరుడుగట్టిన కాషాయ వాది హిందుత్వ వాదిగా పేరొందిన శ్రీకాంత్‌రెడ్డికి టికెట్ రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## హరీష్‌రావుకే మా ఓటు

- మున్నూరుకాపు సంఘం ఏకగ్రీవ తీర్మానం



సిద్దిపేట అర్బన్, నవంబర్ 07, (మనం న్యూస్): అభివృద్ధికి మారుపేరు, కార్యసాధకుడు, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకే తమ ఓటు అంటూ సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాన కాపీని మంగళవారం స్థానిక సర్పంచ్ రవిందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులమై తమ ఓటును మరో పార్టీకి వేయకుండా బిఆర్ఎస్ పార్టీకే వేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో హరీష్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

# బిసి ఆత్మగౌరవ సభకు తరలిన బీజేపి శ్రేణులు



సిద్దిపేట అర్బన్, నవంబర్ 07, (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్న బిసి ఆత్మగౌరవ సభలో హాజరయ్యేందుకు బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీగా బీజేపి శ్రేణులు తరలి వెళ్లారు. సభకు 12 బస్సులు జిల్లా కేంద్రం నుండి బయల్దేరగా శ్రీకాంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. బీజేపి బిసి సీఎం ప్రకటన చేయడంతో బిసి ప్రజల కలలు సాకారం కాబోతున్నాయన్న నినాదంతో సభకు వేలాది మంది తరలి వస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితోపాటు ఇదే సభలో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ సైతం పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కుమార స్వామి, పర్శరాములు, గోనె మార్కండేయులు, అంబటిపల్లి శ్రీనివాస్, యాదన్‌రావు, దాబా నరేష్, భోగి శ్రీనివాస్, కృష్ణ, వెంకట్, బీజేపి శ్రేణులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి రూపాయలు 25 వేల విరాళం

నర్మెట్ట, నవంబర్ 07, (మనం న్యూస్): మండలంలోని వెల్దండలో గ్రామ ప్రజలు దాతల సహకారాలతో దుర్గమ్మ గుడి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో మండలంలోని ఇప్పలగడ్డ సర్పంచి నీరటి రాణి సుధాకర్ మంగళవారం నిర్మాణ కమిటీ సభ్యులకు తమ వంతుగా 25,000 అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తోడ్పడుతున్న భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వంగ భూపాల్ రెడ్డి, కోశాధికారి జాజాల వెంకటరత్నం, కొంపెల్లి భాస్కర్, కళ్యాణ మల్లేశం, పుట్ట నరసింహులు, కొన్న సంపత్, దామెర నరసింహులు, కల్వకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు డబ్బులివ్వాలంటే బాగా ఆడాలిగా..!

టీమిండియా వెటరన్ పేసర్ మహ్మద్ షమీ వరల్ కప్లో అదరగొడుతున్నాడు. ఈ మెగా టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్లలో భారత్ అతడిని పక్కనబెట్టింది. కానీ న్యూజిలాండ్తో మ్యాచ్ నుంచి ఎంట్రీ ఇచ్చిన షమీ.. నాలుగు మ్యాచ్లలోనే ఏకంగా 16 వికెట్లు పడగొట్టి భారత విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ షమీకి బంతినివ్వడమే ఆలస్యం వికెట్ తీయడానికి అన్నట్టుగా సాగుతోంది అతడి విధ్వంసం. షమీ ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్న నేపథ్యంలో అతడి మాజీ భార్య హసీన్ జహాన్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఓ టీవీ ఛానెల్ చర్చలో పాల్గొన్న హసీన్కు షమీ ప్రదర్శనపై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ.. తానేం క్రికెట్కు గానీ క్రికెటర్లకు అభిమానిని కాదని తెలిపింది. 'వరల్ కప్లో ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ అతడు మంచి ప్రదర్శనలు చేస్తూ ఇలాగే ఆడితే అతడికి భారత జట్టులోనే ఉంటాడు. బాగా సంపాదిస్తాడు. అది మా భవిష్యత్తు మరింత సురక్షితం చేస్తుంది' అని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. షమీ-హసీన్ జహాన్లు 2014లో పెళ్లి చేసుకోగా 2015లో వారికి కూతురు జన్మించింది. కానీ 2018లో హసీన్.. షమీపై వేధింపుల కేసు నమోదుచేసింది. కొద్దిరోజుల క్రితమే గృహహింస కేసు కింద కోల్కతా కోర్టు.. షమీ, హసీన్కు నెలకు లక్షా ముప్పై వేల రూపాయలు భరణంగా చెల్లించాలని ఆదేశించింది. 2018 నుంచి ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు.

## వరల్డ్కప్లో అఫ్గాన్ హిస్టరీ..

● మెగాటోర్నీలో హయ్యస్ట్ స్కోరు..

వన్డే ప్రపంచకప్లో సంచలన విజయాలు నమోదుచేస్తున్న అఫ్గానిస్తాన్.. తాజాగా ముంబై వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్లో పలు రికార్డులు నమోదు చేసింది. ఆసీస్తో మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్.. నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 291 పరుగుల భారీ స్కోరు చేసింది. తమ క్రికెట్ చరిత్రలో మూడో వన్డే ప్రపంచకప్కు ఆడుతున్న అఫ్గాన్కు ఈ మెగా టోర్నీలలో ఇదే అత్యధిక స్కోరు. అంతకుముందు అఫ్గాన్.. గత ప్రపంచకప్లో వెస్టిండీస్పై 288 పరుగులు చేసింది. వన్డేలలో అఫ్గాన్ హయ్యస్ట్ స్కోరు 338గా ఉంది. ఐర్లాండ్పై 2017లో ఆ జట్టు ఈ ఘనత సాధించింది.

### వరల్ కప్లో అఫ్గాన్ అత్యధిక స్కోరు వివరాలు

2023లో ఆస్ట్రేలియాపై ముంబైలో 291/5
2019లో వెస్టిండీస్పై లీడ్స్లో 288
2023లో పాకిస్తాన్పై 286/2
2023లో ఇంగ్లండ్పై 284

వాంఖెడే వేదికగా జరుగుతున్న మ్యాచ్లో అఫ్గాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (129 నాటౌట్) అజేయ శతకం సాధించాడు. తమ వరల్ కప్ హిస్టరీలో ఇదే తొలిశతకం. ఈ మ్యాచ్లో అఫ్గాన్ మొత్తంగా 9 సిక్సర్లు బాదింది. ఒక ఇన్నింగ్స్లో 9 సిక్సర్లు కొట్టడం ఇదే ప్రథమం. అంతకుముందు 2019లో ఇంగ్లండ్పై అఫ్గాన్ 8 సిక్సర్లు కొట్టింది. చివరి పది ఓవర్లలో అత్యధిక పరుగులు సాధించడం అఫ్గాన్కు ఇదే తొలిసారి. ఆసీస్తో మ్యాచ్లో అఫ్గాన్.. చివరి పది ఓవర్లలో 96 పరుగులు సాధించింది. అంతకుముందు ఆ జట్టు.. ఇదే టోర్నీలో ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో చివరి పది ఓవర్లలో 68 పరుగులు చేయడమే ఇదివరకు హయ్యస్ట్ స్కోరు.

# టీమిండియా వరుస విజయాల వెనుక ఆ ఇద్దరూ..!



● సెమీస్లో విఫలమైతే..?

వన్డే ప్రపంచకప్లో టీమిండియా వరుస విజయాలతో జైత్రయాత్ర కొనసాగుతోంది. అసాధారణ ప్రదర్శనతో వరుసగా 8 మ్యాచ్లో గెలుపొంది ప్రత్యర్థులను అష్ట దిగ్బంధనం చేసింది. ఈ 8 మ్యాచ్లను టీమిండియా ఏకపక్షంగా ముగించడం మరో విశేషం. టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ ముందు ప్రత్యర్థి జట్లన్నీ తేలిపోయాయి. కనీస పోటీని ఇవ్వలేకపోయాయి. ఇంగ్లండ్తో పోరులో టీమిండియా కాస్త తడబడినా.. భారత బౌలర్లు నిప్పులు చెరిగి అసాధారణ విజయాన్ని అందించారు. ప్రస్తుత ప్రపంచకప్లో టీమిండియా తరహాలో మరే జట్టు కూడా ఆడటం లేదు. భారీ స్కోర్లతో బెంబేలెత్తించిన సౌతాఫ్రికా.. భార త బౌలింగ్ ముందు చిత్తయ్యింది. ఏ లెక్కన చూసుకున్నా.. ఈ మెగా టోర్నీలో టీమిండియాకు తిరుగే లేదనిపిస్తోంది. సంచలన ప్రదర్శనతో టేబుల్ టాపర్గా నిలిచిన టీమిండియా.. అందరి కన్నా ముందే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకున్నా..భారత అభిమానులను ఏదో భయం వెంటాడుతోంది. సెమీస్ గండం గట్టెక్కుతుందా? గతంలో మాదిరి నిరాశ పరుస్తుందా? అని ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. 2011 వరల్ కప్ విజయం తర్వాత టీమిండియా రెండు సార్లు సెమీస్లోనే వెనుదిరిగింది. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన 2015 ప్రపంచకప్లోనూ టీమిండియా వరుస విజయాలతో సెమీస్ చేరింది. రెండు గ్రూప్లు జరిగిన ఈ టోర్నీలో గ్రూప్-బీలో ఉన్న భారత జట్టు ఆడిన ఆరు మ్యాచుల్లో.. ఆరింటీ విజయ కేతనం ఎగరేసింది. మొత్తం 12 పాయింట్లు, పాజిటివ్ నెట్ రన్ రేట్తో సెమీస్లో అడుగు పెట్టింది. గ్రూప్-ఏలో రెండో స్థానంలో నిలిచిన ఆసీస్తో సెమీఫైనల్ మ్యాచ్ ఆడింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో భారత్ ఓటమి పాలైంది. ఒత్తిడిని అధిగమించలేక ఓటమికి తల వంచింది. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లోనూ న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది. ఈ రెండు పరాజయాలే కాకుండా 2014 టీ20 ప్రపంచకప్ ఫైనల్, 2016 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2022 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్, డబ్ల్యూటీసీ 2021, 2023 ఫైనల్లోనూ ఓటమి పాలైంది. ఈ క్రమంలోనే ఫ్యాన్స్కు నాకౌట్ ఫోబియా పట్టుకుంది. దీనికి తోడుగా.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి సూపర్ ఫామ్ కూడా ఫ్యాన్సును మరింత ఆందోళన పరుస్తోంది. తాజా టోర్నీలో టీమిండియా గెలిచిన 8 మ్యాచ్లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలో ఒకరు కచ్చితంగా రాణించారు. ఈ ఇద్దరూ విఫలమైతే పరిస్థితి ఏంది? అనేది ఫ్యాన్సును వెంటాడుతోంది. రోహిత్ ఔటైన సందర్భంలో విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. కోహ్లి విఫలమైనప్పుడు రోహిత్ చెలరేగాడు. కానీ ఈ ఇద్దరూ విఫలమైన మ్యాచ్ లేదు. సెమీస్ మ్యాచ్లో ఈ ఇద్దరూ విఫలమైతే.. టీమిండియాకు కష్టాలు తప్పవని ఫ్యాన్స్ భావిస్తున్నారు. నాకౌట్ మ్యాచ్లో ఈ ఇద్దరికి గొప్ప రికార్డు లేకపోవడం కూడా అభిమానులను వేధిస్తోంది.

| ప్రత్యర్థి | రోహిత్ శర్మ రన్స్ | విరాట్ కోహ్లి రన్స్ |
|---|---|---|
| ఆస్ట్రేలియా | 0 | 85 |
| అఫ్గానిస్తాన్ | 131 | 55 |
| పాకిస్తాన్ | 86 | 16 |
| బంగ్లాదేశ్ | 48 | 103 |
| న్యూజిలాండ్ | 46 | 95 |
| ఇంగ్లండ్ | 87 | 0 |
| శ్రీలంక | 4 | 88 |
| సౌతాఫ్రికా | 40 | 101 |

## జద్రాన్ చరిత్రాత్మక శతకం..

● ముంబైలో భారీ స్కోరు..

ఆస్ట్రేలియాకు అఫ్గాన్ షాకిచ్చేనా..?



ఇబ్రహీం జద్రాన్ చరిత్రాత్మక సెంచరీ (143 బంతుల్లో 129 నాటౌట్, 8 ఫోర్లు, 3 సిక్సర్లు)తో రాణించడంతో ఆస్ట్రేలియాతో ముంబై వేదికగా జరుగుతున్న మ్యాచ్లో అఫ్గానిస్తాన్.. కంగారూల ఎదుట పోరాడగలిగే స్కోరును నిలిపింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేస్తున్న అఫ్గానిస్తాన్.. నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 291 పరుగుల భారీ స్కోరు చేసింది. పటిష్టమైన బౌలింగ్ లైనప్ ఉన్న ఆస్ట్రేలియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న జద్రాన్.. ఇన్నింగ్స్ మొత్తమ్మీద ఒక్క లూజ్ షాట్ కూడా ఆడకుండా రాణించిన తీరు ఆకట్టుకుంది. జద్రాన్ నిలకడకు తోడు ఆఖర్లో రషీద్ ఖాన్ (18 బంతుల్లో 35 నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులతో అఫ్గాన్ భారీ స్కోరు చేయగలిగింది. బౌలర్లు రాణించి ఈ మ్యాచ్లో కంగారూలకు గనక కాబూలీలు షాకివ్వగలిగితే అఫ్గానిస్తాన్ సెమీస్ రేసులో మరో ముందడుగు వేయడం ఖాయం. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు వచ్చిన అఫ్గాన్కు మరోసారి శుభారంభం దక్కలేదు. ఈ టోర్నీలో వరుసగా విఫలమవుతున్న రహ్మానుల్లా గుర్బాజ్ (21) మరోసారి పేలవ షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. అయితే వన్ డౌన్లో వచ్చిన రెహ్మత్ షా (44 బంతుల్లో 30, 1 ఫోర్)తో కలిసి రెండో వికెట్కు వంద బంతుల్లో 83 పరుగులు జోడించారు. ఈ జోడీని మ్యాక్స్వెల్ విడగొట్టాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది (43 బంతుల్లో 26, 2 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. స్పిన్నర్లు కట్టడి చేయడంతో అఫ్గాన్ స్కోరు బోర్డు నెమ్మదిగా సాగింది. క్రీజులో సెటిల్ బ్యాటర్ జద్రాన్ ఉన్నా అతడికి అండగా నిలిచేవాళ్లు లేకపోవడంతో స్కోరుబోర్డు వేగం పుంజుకోలేదు.

హష్మతుల్లాను స్టార్క్ బౌల్ చేశాక క్రీజులోకి వచ్చిన అజ్మతుల్లా (18 బంతుల్లో 22, 1 ఫోర్, 2 సిక్సర్లు) ఉన్నకొద్దిసేపు మెరుపులు మెరిపించాడు. అజ్మతుల్లాతో కలిసి నాలుగో వికెట్కు 37 పరుగులు జోడించిన జద్రాన్. హెజిల్వుడ్ వేసిన 44వ ఓవర్లో ఆఖరిబంతికి రెండు పరుగులు తీసి 131 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. తద్వారా వరల్ కప్లో అఫ్గాన్ తరపున సెంచరీ సాధించిన తొలి బ్యాటర్గా నిలిచాడు. ఆఖర్లో రషీద్ ఖాన్ మెరుపులు మెరిపించాడు. స్టార్క్ వేసిన ఆఖరి ఓవర్లో 4, 6, 6 బాదాడు.

## రష్మికకు మద్దతుగా నిలిచిన నాగ చైతన్య..



ఇటీవల సోషల్ మీడియాలో విడుదల అయిన రష్మిక మందన్నా ఫేక్ వీడియోపై సినీ ప్రముఖులు ఎంతో మంది ఆమెకు అండగా నిలుస్తున్నారు. ఈ విషయంపై మొదటగా బిగ్ బి అమితాబ్ బచ్చన్ స్పందించారు. ఫేక్ వీడియోస్ క్రియేట్ చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అలాగే తాజాగా టాలీవుడ్ నుంచి నాగ చైతన్య, మృణాల్ ఠాకూర్ మరియు చిన్మయి శ్రీపాద లాంటి వాళ్లు కూడా సోషల్ మీడియా ద్వారా రష్మికకు మద్దతు తెలిపారు.టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ దానిని దుర్వినియోగం చేస్తూ సదరు వ్యక్తుల పరువును బజారున పడేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై అందరూ స్పందించాలని, ఇలాంటి చర్యలను అరికట్టడానికి కఠినమైన చట్టాలను తీసుకురావాలని వారు అన్నారు. రష్మిక మందన్నా డీప్ ఫేక్ వీడియోపై నాగ చైతన్య సోషల్ మీడియా ద్వారా స్పందించాడు. టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్న తీరు చూస్తుంటే ఎంతో బాధగా ఉంది. ఇది భవిష్యత్తులో ఎక్కడికి దారి తీస్తుందో ఊహించుకుంటేనే ఎంతో భయమేస్తోంది. దీనిపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి వాటికి బాధితులవుతున్న వారిని రక్షించేందుకు కఠిన చట్టం తీసుకురావాలి. ధైర్యంగా ఉండు రష్మిక అని చైతన్య ట్వీట్ చేశాడు.అలాగే ఇన్స్టాగ్రామ్ స్టోరీ ద్వారా రష్మిక అంశంపై మృణాల్ ఠాకూర్ స్పందించింది. ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలి. అలాంటి వాళ్ల మనస్సాక్షి చచ్చిపోయినట్లు నాకు అనిపిస్తోంది. ధైర్యంగా మాట్లాడినందుకు రష్మికకు నా అభినందనలు. చాలా మంది దీనిపై ఇంకా మౌనంగా ఉన్నారు. ప్రతి రోజూ ఫిమేల్ యాక్టర్స్ ఫోటోలను ఇలా మార్ఫింగ్ చేస్తూ ఇంటర్నెట్లో రిలీజ్ చేస్తున్నారు ఓ సమాజంగా అస్సలు మనం ఎక్క డికి వెళ్తున్నాం. మేమూ మనషులమే కదా. ఎవరూ దీనిపై ఎందుకు మాట్లాడటం లేదు. మౌనంగా ఉండ కండి అని మృణాల్ రాసుకొచ్చింది.ఇక సింగర్ చిన్మయి శ్రీపాద స్పందిస్తూ.. ఇలాంటి అంశాలపై దేశ వ్యాప్తంగా బాలికలు మరియు మహిళల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపింది. అప్పుడే వీటిని అరికట్టగలుగుతామని ఆమె చెప్పింది. తనకు మద్దతుగా నిలుస్తున్న వారికి రష్మిక కృతజ్ఞతలు చెప్పింది.


మనం సినిమా
manamcinema

## కేరళ బాట పడుతున్న ముద్దుగుమ్మలు..



పని చేయాలనే ఉద్దేశం ఉండాలే గానీ, అవకాశాలకు కొదవేం లేదిప్పుడు. అయితే నార్త్, అదీ లేకుంటే సౌత్, రిలీజ్ అయ్యే సినిమాలు, ఓటీటీ ప్రాజెక్టులు... అబ్బో... ఛాన్సులు చాలానే ఉన్నాయి. సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా అందరూ అలాంటి ఛాన్సులనే పట్టేస్తున్నారు. లేడీ లక్ అనుష్క శెట్టి త్వరలోనే మలయాళ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టను న్నారు. ఇంతకు ముందు ఆమె నటించిన సినిమాలు మల యాళంలో రిలీజ్ అయ్యేవి. అయితే ఇప్పుడు ఫస్ట్ టైమ్ ఆమె మల యాళంలో కథనార్లో నటించ డానికి యాక్సెప్ట్ చేశారు. పని చేయాలనే ఉద్దేశం ఉండాలే గానీ, అవకా శాలకు కొదవేం లేదిప్పుడు. అయి తే నార్త్, అదీ లేకుంటే సౌత్, రిలీజ్ అయ్యేలు, ఓటీటీ ప్రాజెక్టులు... అబ్బో... ఛాన్సులు చాలానే ఉన్నాయి. సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా అందరూ అలాంటి ఛాన్సులనే పట్టేస్తున్నారు. లేడీ లక్ అనుష్క శెట్టి త్వరలోనే మలయాళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారు. ఇంతకు ముందు ఆమె నటించిన సినిమాలు మలయాళంలో రిలీజ్ అయ్యేవి. అయితే ఇప్పుడు ఫస్ట్ టైమ్ ఆమె మలయాళంలో కథనార్లో నటించడానికి యాక్సెప్ట్ చేశారు. లన్నీ పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న ఈ తరుణంగా కేరళలో హారర్ థ్రిల్లర్ చేయడం ఎగ్జయిటింగ్గా ఉందని అంటున్నారట స్వీటీ.

## సారా అలీఖాన్ పొట్ట తెగ పెరిగిపోతుందట..





సారా అలీ ఖాన్ తన ఫిట్నెస్ విషయంలో తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఆమె ఫిట్నెస్ గురించి చాలా మందికి తెలుసు. తాను తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. విహారయాత్రలో తిని, తాగి పొట్ట బయటకు వచ్చినట్లు ఆ ఫోటోలో చూపింది. దీంతో పాటు 2 వారాల పాటు కష్టపడి మళ్లీ రూపు సంతరించుకున్నట్లు క్యాప్షన్ ఇచ్చారు. మనీష్ మల్హోత్రా దీపావళి పార్టీలో సారా అలీ ఖాన్ అద్భుతంగా కనిపించింది. ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో చూసిన నెటిజన్లు తెగ లైక్ చేస్తున్నారు. పార్టీ తర్వాత సారా తన ఇన్స్టాగ్రామ్లో ఒక రహస్యాన్ని వెల్లడించింది. 2 వారాల క్రితం తన కడుపు పొడుచుకు వచ్చిందని చెప్పింది. కష్టపడి మళ్లీ తన పాత రూపు తెచ్చుకున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె పోస్టులో రాస్తూ.. ఈ చిత్రాన్ని అప్లోడ్ చేయడంలో నేను చాలా అసౌకర్యంగా ఉన్నాను, కానీ నేను 2 వారాల్లో దాన్ని పరిష్కరించినందుకు గర్వపడుతున్నాను. బరువు సమస్య ఎప్పుడూ నాకు కష్టమే. బై-బై హాలిడే కేలరీలు. అంటూ రాసుకొచ్చింది. సారా అలీ ఖాన్ పీసీఓఎస్తో బాధపడుతున్నారు. గ్లామర్ ఇండస్ట్రీలోకి రాకముందు జంక్ ఫుడ్ ఎక్కువగా తినేది. సారా చాలా ఇంటర్వ్యూలలో తన బరువు 96 కిలోలు అని చెప్పింది. సారా తన ఆహారాన్ని మార్చుకోవడం, వ్యాయామం సహాయంతో బరువు తగ్గింది. సారా ఇటీవల కేదార్నాథ్కు వెళ్లింది. ఆమె తన సెలవుల్లో చాలా తిని తాగింది. ఇది ఆమె రీల్స్లో కూడా కనిపించింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.